


# విజయభాను





విశాఖపట్నం, బుధవారం 18-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 290 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## పాఠశాలల్లో కోవిడ్ టెస్టింగ్ సెంటర్లు
# ఏర్పాటు చేయండి

### ప్రభుత్వాస్పత్రుల్లో 90 రోజుల్లోగా రిక్రూట్‌మెంట్ పూర్తి చేయాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

తాడేపల్లి : స్కూళ్లల్లో కోవిడ్ ప్రొటోకాల్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎవరికైనా కరోనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయాలని సూచించారు. సీఎం వైఎస్ జగన్ మంగళవారం కోవిడ్ నివారణ చర్యలపై తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్‌లో గ్రామ, వార్డు సచివాలయాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో వ్యాక్సిన్ వేసుకుంటూ వెళ్లాలని సూచించారు.



ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మట్లాడుతూ స్కూళ్లు తెరిచినందున అక్కడ కోవిడ్ ప్రోటోకాల్స్ సమర్థవంతంగా పాటించేలా చర్యలు తీసుకోవాలి.. అధికారులకు స్పష్టం చేసిన సీఎం జగన్ వైద్య ఆరోగ్య శాఖ మార్గదర్శకాలను పాటించేలా అధికారులు దృష్టిపెట్టాలన్న దీనిపై ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న మాస్కులు ధరించేలా, భౌతిక దూరం పాటించేలా చర్యలు తీసుకోవాలన్న స్కూళ్లలో టెస్టింగ్‌కు కూడా చర్యలు తీసుకోవాలన్న ఒకవేళ ఎవరికైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేసేలా చూడాలన్న థర్డ్‌వేవ్ నేపథ్యంలో ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపైనా సీఎం సమీక్ష వ్యాక్సినేషన్‌లో గ్రామ, వార్డు సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలన్న ప్రాధాన్యతా క్రమంలో వ్యాక్సిన్ ఇచ్చుకుంటూ వెళ్లాలన్న సీఎం ఉదయం 6 గంటలనుంచి రాత్రి 11 గంటలవరకూ కర్ఫ్యూ సడలింపులు తెల్లవారు జామున పెళ్లిళ్లు ఉంటే... ముందస్తుగా అనుమతి తీసుకోవాలి

**పెళ్లిళ్లలో 150 మందికే అనుమతి**

కోవిడ్ ప్రోటోకాల్స్ పాటించేలా అధికారులు స్వయంగా పర్యవేక్షించాలన్న ఉల్లంఘించేవారిపై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశం కోవిడ్ నివారణ, నియంత్రణ చర్యలతో పాటు వ్యాక్సినేషన్ పై సీఎంకు వివరాలందించిన అధికారుల యాక్టివ్ కేసులు 17,218 రికవరీ రేటు 98.45 శాతం, పాజిటివిటీ రేటు 1.94 శాతం, 3 శాతం కంటే తక్కువ పాజిటివిటీ రేటు నమోదైన

తరువాయి 2లో..

## శ్రీవారిని దర్శించుకున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా



తిరుమల: శ్రీవారిని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దర్శించుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న స్పీకర్‌కు తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఇతర అధికారులు స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం పలికారు. స్పీకర్‌ను తితిదే ఛైర్మన్ శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

దర్శనం అనంతరం స్పీకర్ మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రజలందరిపై స్వామి కృప ఉండాలని ప్రార్థించినట్లు చెప్పారు. అందరికీ శుభం కలగాలని.. ప్రపంచంలో భారత్ అగ్రదేశంగా ఎదగాలని కోరుకున్నట్లు తెలిపారు.




### పెండింగు లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తులను
## వెంటనే పరిష్కరించండి

**- ముఖ్యమంత్రి కార్యదర్శి సోల్మన్ ఆరోగ్య రాజ్**



విశాఖపట్నం :- పెండింగు లో ఉన్న గ్రీవెన్స్ దరఖాస్తుల సర్వీస్ రిక్వెస్ట్ ను వెంటనే పరిష్కరించాలని ముఖ్య మంత్రి కార్యదర్శి సోల్మన్ ఆరోగ్య రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి కార్యదర్శి, జాయింట్ కలెక్టర్లు, అందరు మున్సిపల్ కమిషనర్లతో, 'సిస్కో వెబెక్స్' వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెండింగు లో ఉన్న ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులు ఏ ఏ స్థాయిలో పెండింగు లో ఉన్నాయో, పరిశీలన చేసి వాటిని పరిష్కరించాలని సూచించారు. అన్ని సంక్షేమ పథకాలు అందరికి సరిగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.

సంక్షేమ పథకాలు ఆన్లైన్లలో పొందుపరిచే సమయంలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా లేదా అని తెలుసుకొని వాటిని ఏ విధంగా పరిష్కరించాలో తెలియజేశారు.

జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన బదులిస్తూ జివిఎంసి పరిధిలోని పెండింగు లో ఉన్న అన్ని అర్జీలను వెంటనే పరిష్కరించడం జరుగుతుంది అని తెలియజేశారు.

### 25న ఇంజినీరింగ్, సెప్టెంబర్ 7న అగ్రికల్చర్ -
## ఫార్మశీ కీ విడుదల

**ఆదిమూలపు సురేశ్**



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఈ విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మెడికల్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఏపీఈఏపీసెట్) నిర్వహణ బాధ్యతను కాకినాడ జేఎన్‌టీయూకు విద్యా శాఖ అప్పగించింది. జూన్ 25న ఏపీఈఏపీసెట్ నోటిఫికేషన్ విడుదలైంది. దరఖాస్తుల నమోదు ప్రక్రియను జూన్ 26 నుంచి ఆన్‌లైన్ విధానం ద్వారా ప్రారంభించింది. ఇంజనీరింగ్ పరీక్షను ఈనెల 19, 20, 23, 24, 25 తేదీల్లో... అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను సెప్టెంబర్ 3, 6, 7 తేదీల్లో

తరువాయి 2లో..

## మహిళల రక్షణే మా ప్రథమ కర్తవ్యం

### రమ్య హత్య కేసు నిందితుడిని గంటల వ్యవధిలో అరెస్ట్ చేశాం..

### దిశ చట్టం కఠినంగా అమలు చేస్తున్నాం

**హోంమంత్రి సుచరిత**



అమరావతి: మహిళల రక్షణే మా ప్రథమ కర్తవ్యమని హోంమంత్రి సుచరిత అన్నారు. మంగళవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, మహిళల భద్రతపై తక్షణం చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దిశ చట్టాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. దిశ చట్టం కఠినంగా అమలు చేస్తున్నామని.. దిశ చట్టం కింద 7 రోజుల్లోనే ఛార్జ్‌షీట్ నమోదు చేస్తున్నామని తెలిపారు. 1645 కేసులపై ఏడు రోజుల్లో ఛార్జ్‌షీట్ దాఖలు చేశామని వెల్లడించారు. రమ్య హత్య కేసు నిందితుడిని గంటల వ్యవధిలో అరెస్ట్ చేశామన్నారు. ఆసుపత్రి వద్ద లోకేష్ వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎం జగన్ మానవత్వంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేశారన్నారు. "చంద్రబాబు పాలనలో మహిళలపై ఎన్నో దాడులు జరిగాయి. ఎమ్మార్వో వనజాక్షి, రిషితేశ్వరికి ఎలాంటి భద్రత కల్పించారో చూశాం. గతంతో పోలిస్తే నాలుగు రెట్లు మహిళలపై అఘాయిత్యాలు తగ్గాయి. సీఎం జగన్ పాలనలో మహిళలకు భరోసా ఏర్పడింది. సీఎం జగన్ పాలనలో దళితులు గౌరవం పొందుతున్నారని" హోంమంత్రి సుచరిత అన్నారు.

### గృహ నిర్మాణ పనులకు సంబంధించి ప్రతి వారం
## పురోగతి కనిపించాలి



విశాఖపట్నం : గృహనిర్మాణ పనులకు సంబంధించి ప్రతి వారం పురోగతి కనిపించాలని, ఇంకా గ్రౌండింగ్ కాని గృహనిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ .డా. ఎ.మల్లిఖార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో ప్రతి వారం నిర్వహించే సమీక్షలో భాగంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల లే అవుట్లలో మౌళిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. బేస్ మెంట్ లెవెలింగ్, ఇంటర్నల్ రోడ్లు, బోర్ వెల్స్, నీటి సరఫరా, విద్యుత్తు తదితర పనులను వేగవంతం చేయాలన్నారు. హౌసింగ్ ఇన్స్పెక్టర్లు ఎప్పుటి కప్పుడు క్షేత్ర స్థాయి తనిఖీలు చేయాలన్నారు. లే అవుట్ లలో గృహాలు నిర్మించుకొనే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించి ప్రోగ్రస్ పెంచాలన్నారు. లే అవుట్ లకు సంబందించి

తరువాయి 2లో..

## కొనసాగుతున్న అల్పపీడనం: ఏపీలో భారీ వర్షాలు

విశాఖపట్నం: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. సముద్రమట్టనికి 7.6 కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. అల్పపీడనం ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమలో వర్షాలు కురిసే అవకాశం అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశముందని విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది.




# సుడా అధ్యక్షులు ఆశాలత పదవీ స్వీకారం



శ్రీకాకుళం : శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ ఛైర్పర్సన్ గా కోరాడ ఆశాలత గుప్త మంగళ వారం ప్రమాణ స్వీకారం చేశారు. బాపూజీ కళామందిర్ లో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమర్ధవంతమైన నాయకులు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మహిళలకు గౌరవం కల్పించాలని ముఖ్య మంత్రి ఉద్దేశం అన్నారు. శ్రీకాకుళం నగరాన్ని చక్కగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. బాధ్యతాయుతంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అందరూ సమష్టిగా పనిచేద్దామని ఆయన కోరారు. ముఖ్య మంత్రి జిల్లాకు ప్రాధాన్యతను ఇచ్చి పదవులను వివిధ కులాలకు ఇచ్చారని ఆయన చెప్పారు. పేదల మనస్సుల్లో నిలిచిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. భావనపాడు పోర్టు వలన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కిడ్నీ ప్రాంతంలో కిడ్నీ రిసెర్చ్ కేంద్రం ఏర్పాటు, రూ. 7 వందల కోట్లతో శుద్ధ తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి బలమైన పునాది వేస్తున్నారని కృష్ణ దాస్ చెప్పారు. కౌలు రైతుకు రైతు భరోసా కల్పించిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏడు రోడ్ల కూడలిలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించిన డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, సుడా చైర్ పర్సన్ కోరాడ అశాలత, చంద్ర భూషన్ గుప్త తదితరులు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి క్రిష్ణ దాస్ సతీమణి ధర్మాన పద్మ ప్రియ, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, రెడ్డిక కార్పొరేషన్ ఛైర్పర్సన్ దుక్క లోకేశ్వర రెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్ పర్సన్ బల్లాడ హేమమాలిని రెడ్డి, కళింగ వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ అందవరాపు సూరి బాబు, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్, వెలమ, పొందర, శ్రీశయన కార్పొరేషన్ చైర్ పర్సన్ ప్రతినిధులు పంగ బావాజీ నాయుడు, రాజపు అప్పన్న హైమవతి, చీపురు రాణీ కృష్ణమూర్తి, ఆరంగి మురళి, నగర కళింగ కోమటి మహిళ అధ్యక్షురాలు కిల్లంశెట్టి ధనలక్ష్మి, సురంగి మోహన రావు, కోణార్క్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి వర్యులు, నగర మేయర్



విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ భీమిలి జోన్ 2వ వార్డు పరిధిలో జివిఎంసి నిధుల నుండి రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సామాజిక భవన ప్రారంభోత్సవం మరియు మార్కెట్ శాఖవారి నిధుల నుండి రూ.78 లక్షల వ్యయంతో రైతుబజారు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు.

ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, వార్డులో ప్రజల సౌకర్యార్థం జివిఎంసి నిధులతో సామాజిక భవనాన్ని ప్రారంభించడం జరిగిందని, వార్డులో మౌళిక వసతుల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మార్కెటింగ్ శాఖ వారి నిధులతో రూ.78 లక్షల వ్యయంతో రైతు బజార్ ను ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. భీమిలి, తగరపువలస రైతులు వారు పండించిన కాయగూరలను ఎంతో ఖర్చుతో విశాఖపట్నం తీసుకెళ్లి అమ్మడం జరుగుతుందని, అందువలన వారికి అయ్యే ఖర్చు కూడా చాలా అధికంగా అవుతుందని భీమునిపట్నం లో ఒక రైతు బజార్ ను ఏర్పాటు చేస్తే ఆ రైతులు ఇక్కడే వారు పండించిన కాయగూరలు అమ్ముకోవడం జరుగుతుందని తెలిపారు. భీమిలి నియోజక వర్గం పర్యాటక రంగంగా ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ ధైర్య సాహసాలు



ముప్పాళ్ళ: జిల్లాలో సంచలనం సృష్టించిన బీటెక్ విద్యార్థిని రమ్య హత్య కేసులో నిందితుడైన శశికృష్ణను పట్టుకోవటంలో హెడ్ కానిస్టేబుల్ చాకచక్యం ప్రదర్శించారు. ఉన్నతాధికారుల ప్రశంసలు అందు కుంటున్నారు. హత్యానంతరం పరారైన నిందితుడు నరసరావుపేట మండలం ములకలూరు గ్రామ సమీపంలో ఉన్నట్టుగా ఫోన్ సిగ్నల్ ద్వారా గుర్తించిన పోలీసు ఉన్నతాధికారులు ముప్పాళ్ల, నరసరావుపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముప్పాళ్లలో స్టేషన్ విధుల్లో ఉన్న హెడ్కానిస్టేబుల్ మహ్మద్రఫీ తన స్వగ్రామం కూడా పక్కనే ఉన్న పమిడిపాడు కావటంతో హుటాహుటిన నిందితుడిని పట్టుకునేందుకు బయలుదేరారు. చదవండి: గాంధీ ఆసుపత్రి అత్యాచార ఘటనలో ట్విస్ట్ ములకలూరు పొలాల్లో ఉన్నట్లుగా గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకునేందుకు యత్నించే క్రమంలో నిందితుడు తనవద్ద నున్న కత్తితో చేతిపైన, గొంతుపైన గాయపరుచుకొని ఆత్మహత్యా యత్నానికి ఒడిగట్టాడు. హెడ్కానిస్టేబుల్ రఫీని కూడా కత్తితో బెదిరించాడు. అయినా రఫీ వెనుకడుగు వేయకుండా చాకచక్యంగా తోటి సిబ్బంది సాయంతో నిందితుడిని వెనుకవైపుగా వెళ్లి అదుపులోకి తీసుకున్నారు.

నిందితుడిని పట్టుకోవడంలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన రఫీని ఇన్చార్జ్ డీఐజీ రాజశేఖర్, రూరల్ ఎస్పీ విశాల్గున్నీ, అర్బన్ ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, అదనపు ఎస్పీ రిశాంత్రెడ్డితో పాటు సత్తెనపల్లి డీఎస్పీ విజయభాస్కరరెడ్డి, రూరల్ సీఐ నరసింహారావు ఫోన్లో అభినందించారు.

ఇది మా స్టేషన్కే గర్వకారణమని ఎస్సై ఎమ్.పట్టాభిరామయ్య ఆనందం వ్యక్తం చేశారు.

## సచివాలయాల వార్డు కార్యదర్శులకు మెమో

విశాఖపట్నం : జివిఎంసి 3వ జోన్ 22వ వార్డు పరిధిలోని 7 సచివాలయాల వార్డు కార్యదర్శులు తేది.13.08.2021న జివిఎంసి కమిషనర్ వారికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మరియు

సమావేశమునకు వెళ్ళుటకు ఎటువంటి అనుమతి పొందకుండా బాధ్యతారహితంగా ప్రవర్తించినందున కార్యదర్శు లందరికీ క్రమశిక్షణ చర్య కింద మెమో ఇవ్వడం జరిగింది. 22వ వార్డు కార్పొరేటర్ అయిన పి.ఎల్.వి. నారాయణ మూర్తి వారి వార్డులో ఉన్న కార్యదర్శులు అందరినీ ఒక చోట చేర్చి బహిరంగ సమావేశం ఏర్పాటు చేయుటకు ముందస్తుగా కమిషనర్ వద్ద నుండి గాని జోనల్ కమిషనర్ వద్ద నుండి గాని వార్డు ప్రత్యేక అధికారి వద్ద నుండి గాని అనుమతి తీసుకోనందుకు మరియు వారందరితో తేది.13.08.2021న పిలిపించి, మీటింగ్ పెట్టి సచివాలయాల యొక్క పనులకు ఆటంకం కలిగించెను. సదరు కార్యదర్శులు కూడా కమిషనర్ వారి వద్ద నుండి జోనల్ కమిషనర్ వద్ద నుండి గాని, వార్డు ప్రత్యేక అధికారి వద్ద నుండి గాని ఎటువంటి అనుమతి పొందకుండా మరియు వారి యొక్క పనులు అన్నింటినీ నిలిపివేసి సమావేశమునకు హాజరు అయినందున కాండక్ట్ రూల్ 1964 ప్రకారము వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు కమిషనర్ వారికి సర్వ హక్కులు కలవు. కావున, కమిషనర్ వారు కార్యదర్శులందరకు క్రమశిక్షణా చర్యలో భాగంగా మెమో ఇచ్చుట జరిగినది. కార్యదర్శులందరు ఇచ్చిన జవాబుననుసరించి చర్యలు తీసుకొనబడును. ఈ విషయంలో సదరు వార్డు కార్పొరేటర్ కలుగజేసుకొని అధికారుల విధులకు ఆటంక పరచవద్దని తెలియజేయడమైనది.

## కోటి మొక్కలు నాటాలన్నదే లక్ష్యం: మంత్రి పెద్దిరెడ్డి



విజయవాడ: రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన అన్ని జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆగస్టు 31 నుంచి మొక్కలు నాటడం ప్రారంభించాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ కూడా చూసుకోవాలన్నారు. నాటిన మొక్కలు చనిపోతే సర్పంచ్, అధికారులపై చర్యలు తీసుకుంటామని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు.

## టీడీపీ నేత జ్యోతుల నెహ్రూకు గుండెపోటు

జగ్గంపేట: మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ సోమవారం అస్వస్థతకు గురయ్యారు. పొలంలో ఉండగా సాయంత్రం ఆయనకు గుండెపోటు వచ్చింది. జగ్గంపేట నుంచి వైద్యులు హుటాహుటిన చేరుకుని, ప్రథమ చికిత్స చేశారు. పరిస్థితి విషమంగా ఉండడంతో జగ్గంపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువచ్చారు.

నెహ్రూకు డాక్టర్ రమేష్ ఆక్సిజన్ అందించి ఉపశమనం కల్పించారు. అనంతరం రాజమహేంద్రవరం బొల్లినేని ఆసుపత్రికి తరలించారు. ఆయన అపాయం నుంచి బయటపడ్డారని టీడీపీ నేతలు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## పాఠశాలల్లో కోవిడ్ టెస్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయండి

జిల్లాలు 10 3 నుంచి 6 శాతంలోపు పాజిటివిటీ నమోదైన జిల్లాలు 3 నెట్వర్క్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న బెడ్లు 93.98శాతం ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న బెడ్లు 74.82 శాతం 104 కాల్ సెంటర్కు వచ్చిన ఇన్ కమింగ్ కాల్స్ 571

థర్డ్ వేవ్ సన్నద్ధత

అందుబాటులో ఉన్న ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ 20,464 డి టైప్ ఆక్సిజన్ సిలిండర్లు 27,311 ఆగష్టు నెలాఖరునాటికి 104 చోట్ల ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్లు ఏర్పాటు పూర్తి మరో 36 చోట్ల సెప్టెంబరు రెండోవారానికి పూర్తి చేయనున్నట్లు తెలిపిన అధికారులు

వ్యాక్సినేషన్జి మొత్తం వాక్సినేషన్ తీసుకున్నవారు 1,82,00,284 సింగిల్ డోసు వ్యాక్సిన్ తీసుకున్నవారు 1,15,98,720 రెండు డోసుల వ్యాక్సిన్ పూర్తయిన వారు 66,01,563 ఉపయోగించిన మొత్తం వ్యాక్సిన్ 2,48,01,847 డోసులు

ఔషధ నియంత్రణశాఖపైనా సమర్థవంతమైన ఔషధ నియంత్రణ, పరిపాలన కోసం వెబ్సైట్ ఔషధాల నాణ్యత, ప్రమాణాలను పాటించేలా చేయడంలో దోహదకారిగా కంప్యూటర్ ఎయిడెడ్ సెలక్షన్ ఆఫ్ ఇన్స్పెక్షన్ - 'సీఏఎస్ఐ' పేరిట నూతన వెబ్సైట్ వెబ్సైట్లోని అంశాలను సీఎంకు వివరించిన అధికారులు తయారీ సంస్థలనుంచి రిటైల్ దుకాణాల వరకూ కూడా దీని పరిధిలోకి వస్తాయన్న అధికారులు టెలిఫోన్, వాట్సాప్, మెయిల్.. ఇతరత్రా మార్గాల ద్వారా కూడా ఫిర్యాదులను స్వీకరిస్తామన్న అధికారులు తనిఖీల్లో పారదర్శకత, నాణ్యత, నిరంతర ఫాలోఅప్ కోసమే కొత్త వెబ్సైట్ అని తెలిసిన అధికారులు డ్రగ్స్ తనిఖీల్లో గుర్తించిన అంశాలపై ఫాలో అప్ ఉండాలన్న నిర్దేశిత సమయంలోగా ఇచ్చిన సూచనలు, ఆదేశాలను అమలు చేశారా? లేదా? అన్నదానిపై నిర్ణీత కాలం తర్వాత మళ్లీ తనిఖీలు చేయాలన్న వెబ్సైట్ నిర్వహణపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్న సీఎం ప్రభుత్వ ఆస్పత్రుల్లోని మందులపైనా కూడా నిరంతరం తనిఖీలు చేయాలన్న జీఎంపీ ప్రమాణాలు పాటిస్తున్నారా?లేదా? అన్నదానిపై నిరంతరం తనిఖీలు చేయాలన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లోని డ్రగ్స్టోర్లను కచ్చితంగా తనిఖీలు చేయాలన్న మందులు నాణ్యతతో లేకపోతే ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతింటుందన్న

ఔషధాల్లో కల్తీలను నివారించడానికి ప్రివెంటివ్ యాక్షన్ థ్రూ డ్రగ్ సర్వేలెన్స్-'పీఏడీఎస్' (పాడ్స్) పేరిట మరొక వెబ్సైట్ డ్రగ్స్ తయారీ దారులు నుంచి పంపిణీదారుల వరకూ ట్రాకింగ్ ఏ కంపెనీ నుంచి డ్రగ్ తయారీ అవుతుంది, లైసెన్స్లు ఉన్నాయా? లేవా తదితర అంశాలన్నింటిపైనా కూడా తనిఖీ ఉంటుందన్న అధికారులు గతంలో అజిత్రోమైసిన్ మందును ఉత్తరాఖండ్ లో ఒక కంపెనీ తయారు చేసినట్టుగా చెప్పారని, ఆరా తీస్తే అలాంటి కంపెనీ ఏమీ లేదని, వారు తయారుచేసిన టాబ్లెట్లలో ఎలాంటి డ్రగ్లేదని తెలిపిన అధికారులు ఇలాంటి వాటి నివారణకు ఈ వెబ్సైట్ ఉపకరిస్తుందని తెలిపిన అధికారులు అంతేకాకుండా ప్రభుత్వం వద్ద ఔషధ కంపెనీల రిజిస్ట్రేషన్ అంశాన్ని కూడా పరిశీలించాలన్న సీఎం క్రమం తప్పకుండా ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా చూసే అవకాశాన్ని పరిశీలించాలన్న సీఎం దీనివల్ల వారి ఉత్పత్తులపై ఎప్పటికప్పుడు తనిఖీలు జరుగుతాయన్న సీఎం డ్రగ్ డీలర్లు పంపిణీచేస్తున్న మందులకు సంబంధించి ఒక వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకొచ్చామని, దీనివల్ల ట్రాకింగ్ సులభం అవుతుందని తెలిపిన అధికారులు పిల్లల్లో న్యుమోనియా మరణాల నివారణకు వ్యాక్సినేషన్పై సీఎం సమీక్ష న్యుమోనియా నివారణకు ఇకపై న్యూమోకోకల్ కాంజ్యుగట్ వ్యాక్సిన్ను (పీసీవీ) ఇవ్వనున్నట్లు తెలిపిన అధికారులు పిల్లలకు ఈ వ్యాక్సిన్ ఇచ్చేందుకు తీసుకుంటున్న చర్యలను సీఎంకు వివరించిన అధికారులు ఇప్పటివరకు పిల్లలకు 9 రకాల వ్యాక్సిన్లు అందిస్తున్న ప్రభుత్వం

ఆస్పత్రుల్లో నాడు - నేడు పనులను కూడా వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సీఎం ఆదేశం

ఈ సమీక్షా సమావేశానికి ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), సీఎస్ ఆదిత్యనాథ్ దాస్, డీజీపీ గౌతం సవాంగ్, కోవిడ్ టాస్క్ఫోర్స్ కమిటీ ఛైర్మన్ ఎం టీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి (కోవిడ్ మేనేజిమెంట్ అండ్ వ్యాక్సినేషన్) ఎం రవిచంద్ర, 104 కాల్ సెంటర్ ఇంఛార్జి ఎ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఆరోగ్యశ్రీ సీఈఓ వి వినయ్ చంద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ (డ్రగ్స్) రవి శంకర్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### గృహనిర్మాణ పనులకు సంబంధించి ప్రతి వారం పురోగతి కనిపించాలి


ఎక్కడైనా వివాదాలు ఉంటే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రూరల్ హౌసింగ్ కు సంబందించి ప్రతిపాదనలను వారాంతంలో గా పూర్తి చేయాలన్నారు. ఇసుక, ఇనుము, సిమెంటు అవసరం మేరకు ముందుగానే ఇండెంట్ పెట్టాలన్నారు. మెటీరియల్ ను పెట్టడానికి గొడౌన్ లను సిద్ధం చేసుకోవాలన్నారు. టిడ్కో గృహాలకు సంబందించి మంజూరైన యూనిట్ లు అన్నింటికి మౌళిక వసతులను కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ .గోవిందరావు, హౌసింగ్, డ్వామా పిడిలు ఎం . శ్రీనివాసరావు, సంధీప్, ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీ రాజ్, టిడ్కో ఎస్ ఇ లు రవికుమార్, సుధాకర్ రెడ్డి, కుమార్, జి.వి.ఎం.సి, ఆర్ అండ్ బి, ఇ పి డి సి ఎల్ శాఖల అధికారులు హాజరైయారు.

### 25న ఇంజినీరింగ్, సెప్టెంబర్ 7న అగ్రికల్చర్ - ఫార్మశీ కీ విడుదల

నిర్వహించనున్నారు. మౌలిక సదుపాయాల అందుబాటు, కొవిడ్-19 మహమ్మారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఈ పరీక్షలను 16 సెషన్లలో నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులో 10 సెషన్లు ఇంజనీరింగ్.. ఆరు సెషన్లు అగ్రికల్చర్, ఫార్మశీ అభ్యర్థులకు పరీక్షలు ఉంటాయి. కరోనా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇంటర్మీడియట్ పరీక్ష రద్దు చేసిననందున ఈఏపీసెట్ మార్కుల ఆధారంగానే వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు వంద శాతం వెయిటేజీని తీసుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈఏపీసెట్-2021 పరీక్షకు మొత్తం 2,59,564 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 1,75,796 మంది అభ్యర్థులు ఇంజనీరింగ్, 83,051 మంది అగ్రికల్చర్ను ఎంపిక చేసుకున్నారు. 717 మంది ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాలు రెండింటినీ ఎంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 14 పరీక్షా జోన్లలో 120 పరీక్షా కేంద్రాలలో పరీక్ష నిర్వహించనున్నారు. దరఖాస్తును సమర్పించేటప్పుడు వచ్చిన తప్పులను సరిదిద్దుకోవడం కోసం మొత్తం 3,650 మంది విద్యార్థులు హెల్ప్ లైన్ సెంటర్లో నమోదు చేసుకోగా వారి దరఖాస్తులు సరిదిద్దారు. కొవిడ్ పాజిటివ్తో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షకు అనుమతించబోమని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నెల 25న ఇంజినీరింగ్, సెప్టెంబర్ 7న అగ్రికల్చర్-ఫార్మసీ కీ విడుదల చేయనున్నట్లు ఆదిమూలపు సురేశ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## అఫ్గాన్ పరిస్థితులపై ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష!

### ఎంబసీ సిబ్బంది తరలింపు పూర్తయ్యిందన్న విదేశాంగశాఖ



దిల్లీ: అఫ్గానిస్థాన్లో చోటుచేసుకుంటున్న తాజా పరిస్థితులను సమీక్షించేందుకు మంత్రులు, అధికారులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్తో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ ఈ సమావేశానికి హాజరయ్యారు. అఫ్గాన్లో చిక్కుకుపోయిన భారతీయులను స్వదేశానికి తీసుకురావడంతో పాటు తాలిబన్ నాయకత్వంపై వ్యవహరించాల్సిన వ్యూహంపై ప్రధాని మోదీ సమీక్ష నిర్వహిస్తున్నట్లు సమాచారం.

**ఎంబసీ సిబ్బంది తరలింపు పూర్తి..**

అఫ్గానిస్థాన్ని తాలిబన్లు హస్తగతం చేసుకోవడంతో అక్కడ భయానక పరిస్థితులు నెలకొన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఉన్న భారత రాయబార సిబ్బందితోపాటు పౌరులను తరలించేందుకు భారత ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో కాబుల్ నుంచి సాధారణ విమాన సేవలు నిలిచిపోవడంతో భారత వాయుసేన విమానం రంగంలోకి దిగింది. అమెరికా బలగాలతో పాటు అఫ్గాన్ అధికారుల సహకారంతో కాబుల్లోని భారత ఎంబసీ సిబ్బందిని స్వదేశానికి తీసుకువచ్చినట్లు భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ పేర్కొన్నారు.

సంక్షోభ సమయంలో ఎంబసీ సిబ్బందిని తీసుకువచ్చే సంక్లిష్టమైన ఆపరేషన్కు సహకారం అందించిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అఫ్గాన్ నుంచి స్వదేశానికి రావాలనుకున్న భారతీయులను కూడా తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నామని విదేశాంగమంత్రి జయశంకర్ వెల్లడించారు.

# స్టీల్‌ప్లాంట్ ప్రైవేటుపరం చేయవద్దు

## జివియంసి గాంధీ విగ్రహం వద్ద 138 రోజుకి చేరుకున్న రిలే నిరాహార దీక్షలు




విశాఖపట్నం : స్టీల్ ప్లాంట్ ప్రయివేటు పరం చేయవద్దని జీవీఎంసీ గాంధీ విగ్రహం నిరాహార దీక్షలు 138 రోజుకి చేరుకున్నాయి. ఈ దీక్షలో విశాఖ జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి దౌలపల్లి అప్పలరాజు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరించరాదని ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసింది. మన జివిఎంసి కౌన్సిల్ కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అయినా మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను అమ్మాలనే నిర్ణయంతో ముందుకు పోతున్నది. ప్రైవేటీకరణకు అడ్వైజర్లను నియమించింది. కాని ఈ కమిటీలు వాయిదులు వేసుకుంటూ వెళ్ళుతున్నాయిగానీ నేటికి కూడా వాటి అమలకు కార్మికవర్గం అడ్డుకోవడం వలన ముందుకు వెళ్ళలేక పోతున్నాయి. అదే దీక్షతతో కార్మికవర్గం స్టీల్‌ప్లాంట్ ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ కాకుండా విశాఖ కార్మిక వర్గం అడ్డుకుంటుంది. ప్రభుత్వ రంగ సంస్థలు ఉండబట్టే ఆటో కార్మికుల్కైన ఆటో ఇతర అంఘటిత రంగ కార్మికులకు ఉపాధి దొరుకుతుందని లేకపోతే విశాఖ నగరమే అభివృద్ధి అయ్యి ఉండేది కాదు అని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రైయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోనే వరకు పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఎంతటి నియంతల్కైన ప్రజా పోరాటాలకు దిగి రాక తప్పదన్నారు. మోడీ ప్రభుత్వం ఎంత వేగంగా ప్రైవేటీకరణ విధానాలు కొనసాగిస్తే దానికి రెట్టింపు వేగంతో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ రంగం అనేది ప్రజల అస్థిని దానిని కొందరి వ్యక్తులకు కట్టబెట్టడం సమంజసం కాదన్నారు. ఈ దీక్షలో యూనియన్ నాయకులు దౌలపల్లి అప్పలరాజు, కె.వి.రమణ, బి. శ్రీను, వి. శ్రీధర్, వాల్వా క్యాబ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం గొలుగొండ మండలం జర్నలిస్టులు స్థానిక మండల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేయాలని, కోవిడ్ కారణంగా చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రకటిం చిన ఐదు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందజేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూ డబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సింగంపల్లి చిన్నయ్య నాయుడు, కార్యవర్గ సభ్యుడు జక్కు నరసింహమూర్తి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు భీమిరెడ్డి సత్యనారాయణతో కేడిపేట, గొలుగొండ పాత్రికేయులు పాల్గొన్నారు.

# సింహాద్రి నాదునికి వైభవంగా నిత్యకల్యాణం

# ఘనంగా గరుడసేవ



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మంగళవారం దశమి పర్వదినాన శ్రీ సింహాద్రి నాథుడు నిత్య కల్యాణం అత్యంత ఘనంగా నిర్వహించారు.

ఉత్సవంలో భాగంగా సింహాద్రి నాథుడు శ్రీదేవి భూదేవి అమ్మవార్లు ను అత్యంత సర్వాంగ సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరి పించారు.

తదుపరి స్వామివారి ఆర్జిత సేవలలో అత్యంత కీలకమైన గరుడ సేవను ఘనంగా జరిపించారు. వేద మంత్రోచ్ఛారణల నడుమ మృదుమధుర మంగళవాయిద్యాల నడుమ సాగిన సేవల్లో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీను బాబు ప్రత్యేక టిక్కెట్ కొనుగోలు చేసి గరుడ సేవలో పాల్గొన్నారు.

## అబీద్ నగర్ పార్కులో

# జెండా వందన పండుగ

విశాఖపట్నం : అక్కయపాలెం లో అబీద్ నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యములో గల అబీద్‌నగర్ పార్కులో 75 వ స్వతంత) దినోత్సము సందర్భంగా సంఘ (ట్రెజరర్) సభ్యులు శ్రీ సాహిణి రమేష్ పత్రికా విలేకరులతో ప్రసంగించిరి.

అబీద్ నగర్ పార్కు ఉపాధ్యక్షులు యు.కిషోర్ మరియు పార్కు ప్రధాన కార్యదర్శి జఫురుల్లా ఖాన్ చేతుల మీదుగా జెండా వందనం జరిగింది. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలతో సత్కరించిరి.ఈ సందర్భంగా పలువురు సంఘ సభ్యులు జాతీయ గీతములు పాడితిరి. ఈ సందర్భంగా పార్కు నందు ప్రజలకు ఉపయోగపడే పలు వ్యాయామ పరికరములు అమర్చితిరి. ఇది చుట్టుపక్కల వున్న కోలనీ వాసులకు ఆరోగ్యపరంగా ఎంతగానో ఉపయొగకరం అని ప్రధాన కార్యదర్శి జె.ఖాన్ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు నాయుడు, సాహిణి రమేష్, యు.కిషోర్, ఎం.వి.ప్రసాద్, ఎం. వెంకటరావు, జె.ఎస్.చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభాగానికి

# సుందరపు శ్రీనువాస్ ఇన్వెర్టర్ వితరణ



పరవాడ : జివియంసి 79వవార్డు వైసీపీ నాయకులు, వైసీపీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి, మాతృమూర్తి కన్స్ట్రక్షన్స్ అధినేత సుందరపు శ్రీనువాస్ జన్మదిన వేడుకులు మంగళవారము ఘనంగా జరిగాయి. దీంట్లో భాగంగా పరవాడ ట్రాఫిక్ పోలీసు విభాగానికి ఇరవైవేలు వెచ్చించి కొనుగోలు చేసిన ఇన్వెర్టర్‌ను స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ సుందరపు శ్రీనువాస్ సేవలను కొనియాడారు. ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరుపుకోవాలి అని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో 79వ వార్డు వైసిపి సినియర్ నాయకులు సుందరపు అప్పారావు, రాజు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తగరపువలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి

# ఏఎంజీ సంస్థ 10 లీటర్ల ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ అందజేత




భీమునిపట్నం : జివియంసి 2వ వార్డు తగరపువలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి ఏఎంజీ సంస్థల. సిడిఓ సునీతా కౌమన్ సహకారంతో కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, 10 లీటర్ల ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ ను డాక్టర్ అశోక్ కి అందజేశారు. డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఈ కోవిడ్ క్లిష్ట పరిస్థితిలలో ఈ ఆక్సిజన్ కాన్సంట్రేటర్స్ ఎంతో ఉపయోగకరం అని, అందించిన ఎఎంజీ సంస్థల సిడిఓ సునీతా కౌమన్ కి, సహకరించిన కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి కి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో...

డాక్టర్ సుస్మిత, ఎఎన్ఎం.రామలక్ష్మి, తెలుగు దేశం విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సెక్రటరీ గాడు అప్పలనాయుడు, రిక్క సత్య వతి, చేట్ల రమణ, చిల్ల ఎర్రయ్య రెడ్డి, నమ్మి శ్రీరామ్ పాల్గొన్నారు.

# మురళీకృష్ణకు జాతీయ, రాష్ట్ర అవార్డులు



అవార్డు సాధించిన మఠం మురళీకృష్ణ

కొయ్యూరు : కొయ్యూరు మండలం కోండగోకిరి పంచాయతీకి చెందిన మఠం మురళీకృష్ణకు అబ్దుల్‌కలాం మెమోరియల్ ఆర్గనేషన్ సంస్థ వారు సేవభూషణ్ జాతీయ అవార్డును, అలాగే మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ సంస్థ రాష్ట్ర స్థాయి సేవారత్న అవార్డును, అలాగే బాపూజి కల్చరర్, సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ వారి విశిష్ట సేవాజ్యోతి అవార్డును అందించారు. ఈ అవార్డులను ఆయా సంస్థ అధిపతుల ద్వారా మురళీకృష్ణ అందుకోవడం జరిగింది. మురళీకృష్ణ గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నారు. అలాగే కొండగోకిరి గ్రామాన్ని దత్తత తీసుకొని తన సొంత నిధులతో అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. అంతేకాకుండా కరోనా కష్టకాలంలో సుమారు 2లక్షల వరకు వెచ్చించి నిత్యావసర వస్తువులు మందులు పంపిణీ చేశారు. ఈ అవార్డులు రావడంతో మురళీకృష్ణ ఆనందం వ్యక్తం చేస్తూ ఈ అవార్లును కోవిడ్ వారియర్స్‌కు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పుడు తనపై మరింత బాధ్యత పెరిగిందని, ముందు ముందు మరింత సేవ కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ అవార్డు పట్ల బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ ఆనందం వ్యక్తం చేశారు.

## పలు సేవా కార్యక్రమాలు చేసిన

# యువ వ్యాపారవేత్త రిషబ్ సురానా కు సేవా పురస్కారం



విశాఖపట్నం : కరోనా క్లిష్ట సమయంలో అనేక సేవాకార్యక్రమాలు చేసిన యువ వ్యాపారవేత్త రిషబ్ సురానా కు విశాఖ జిల్లా యంత్రాంగం సేవా పురస్కారాన్ని అందచేసింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం విశాఖ పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించిన వేడుకల్లో రిషబ్ సురానా (జైన్ తెరాపంత్ కమ్యూనిటీ) కు జిల్లా ఇంచార్జి మంత్రి కురసాల కన్నబాబు ప్రశంసా పత్రాన్ని అందచేశారు. జిల్లా కలెక్టర్ ఏ.మల్లికార్జున, సిటీ పోలీస్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా,జాయింట్ కలెక్టర్లు వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ బాబు ల సమక్షంలో తీసుకున్న పురస్కారం సమాజ సేవలో తన భాద్యతను మరింత పెంచిందని రిషబ్ సురానా తెలిపారు.

## సింహాద్రినాథునికి

# రూ.2 లక్షల విరాళం



సింహాచలం : సింహాద్రినాధుడు కి మంగళవారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె వెంకటేశ్వరావు తమ తల్లిదండ్రులు కొల్లా చిన్న చిన్నమ్మడులు పేరిట అన్న ప్రసాదం కు చందన సమర్పణకు కలిసి 2 లక్షల రెండువేల276 రూపాయలు విరాళంగా సమర్పించారుఈ సందర్భంగా వెంకటేశ్వరావు దంపతులు పేరిట ఆలయ వర్గాలు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వాదం అందజేశాయి వీరితో పాటు మరికొందరు భక్తులు చందన అన్నప్రసాదం కు విరాళాలు సమర్పించారుఈ కార్యక్రమంలో హేమంత్, మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు అలయ అర్చక స్వాములు పాల్గొని పూజలు నిర్వహించారు.

## పాత్రికేయుల సమస్యలు

# పరిష్కరించాలని వినతి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం కొయ్యూరు మండల పాత్రికేయులు తహశీల్దార్ తిరుమలరావుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేయాలని, కోవిడ్ కారణంగా చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందజేయాలని కోరారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు పాల్గొన్నారు.

# విద్యాకానుకలు అందజేత



గొలుగొండ : గొలుగొండ మండలం పుత్తడి గైరంపేట స్కూల్ నందు జగనన్న విద్యా దీవెన సందర్భంగా విద్యార్ధులకు విద్యాకానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రమణ, స్కూల్ కమిటీ చైర్మన్ రావుల కొండలరావు, స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటరమణ, స్కూల్ టీచర్ నాగమణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి



పట్టుబడ్డ పేకాటరాయుళ్లు

మాకవరపాలెం : మాకవరపాలెం ఎస్సై రామకృష్ణారావు ఆధ్వర్యంలో బయ్యవరం గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులో తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2880 నగదు, పేక ముక్కలను స్వాదీనం చేసుకున్నామన్నారు.

## కాశీపట్నం గ్రామంలో

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

అనంతగిరి : కాశీపట్నం పంచాయతీ కాశీపట్నం గ్రామంలో మంగళవారం ఉదయం సంతషెడ్లులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. స్థానిక గ్రామస్తులు సచివాలయం మరియు రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. పోలీసు వారికి మరియు ఎమ్మార్వోకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఎస్సై కరక రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విజయభాను సంపాదకీయం

## శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ....

మన దేశం ఏ సమస్యల్లో చిక్కుకున్నా సామరస్యంతో, శాంతియుతంగా పరిష్కరించుకున్నదే కానీ ఏ దేశంపైనా దాడి చేయలేదని, చైనా వలె ఆకస్మిక దురాక్రమణలకు పాల్పడలేదని పీవీ అన్నారు. దేశ రక్షణలో యువత పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. చైనాతో యుద్ధం సమయంలో దేశ యువతనుద్దేశించి పీవీ నరసింహారావు రాసిన ప్రత్యేకం వ్యాసం ఇది.

గత పదిహేనేండ్లలో మన విదేశాంగ ఆంతరంగిక విధానాల్లో బింబప్రతిబింబ భావమెంత వరకు కనిపించింది? ప్రపంచ దేశాలన్నింటికీ శాంతిపాఠాలు చెప్పి మనం చిల్లర మల్లర ఆంతరంగిక వ్యవహారాల్లో అశాంతి మార్గాలను అవలంబించకూడదు. విశ్వమానవ సమైక్యతను, సమానత్వాన్ని ఉద్బోధించిన మనం అడుగడుగునా కుల, మత, వర్గ, వ్యక్తి ద్వేషాలకు అవకాశమివ్వకూడదు.

మన దేశం శాంతి కాముకదేశం. మన జాతి ఎన్నడూ ఒకరితో కయ్యానికి కాలు దువ్వలేదు. మరొక దేశంపైన దాడి చేయలేదు. ఒకరి భూభాగం పైన కన్ను వేయలేదు. విశ్వ మానవ సౌభ్రాతృత్వానికీ, శాంతియుత సహజీవనానికీ మనమే బాటలు వేశాం. ఎంత విషమ సమస్యనైనా సరే, సామరస్యం ద్వారా పరిష్కరించవచ్చునని విశ్వసించాం. ఆ విశ్వాసాన్ని పురస్కరించుకొని అనేక సమస్యల పరిష్కారంలో సముచిత పాత్ర నిర్వహిస్తూ వచ్చాం. ఇదే మన సిద్ధాంతం. ఇదే మన సంప్రదాయం.

కానీ కాలం తారుమారైంది. శాంతికాముకత్వమంటే బలహీనత అనీ, సామరస్య ప్రవృత్తి అంటే చేతగానితనమనీ, సహజీవన విధానమంటే నిష్క్రియత్వమనీ- మన పొరుగుదేశమైన చైనా పాలకులు అపార్థం చేసుకున్నారు. అవసరమున్నా లేకున్నా యుద్ధానికే అలవాటుపడ్డ వారైనందున శత్రుదేశమేదీ అనువుగా కనపడలేదని మిత్రదేశంపైనే బలమదాలను ప్రదర్శించబూనారు. ప్రపంచ చరిత్రలో ఇటీవల కనీవినీ ఎరుగని అమానుషత్వం, శఠత్వం, సామ్రా జ్య కాంక్ష వారివేనన్న శాశ్వత దుష్కీర్తిని సాధించు కున్నారు. అయితే చైనా సేనల ఆకస్మిక దురాక్రమణకు భారతదేశం మరింత కాకలు తీరిందే కానీ చలించలేదు, ఛిన్నాభిన్నం కాలేదు. దేశ చరిత్రలో ఎన్నడూలేని ఉత్సాహం, ఐక్యభావం, నవ చైతన్యం చైనా దండయాత్ర ఫలితంగా వెల్లివిరిశాయి. ఈ నవ చైతన్యాన్ని సంఘటితపరచడమే నేడు మన ప్రథమ కర్తవ్యం.

ఏ ఉద్యమమైనా యువజనుల ఉత్సాహంతోను, అనుభవజ్ఞుల సలహా సంప్రదింపులతోను ముందుకు సాగుతుంటుంది. కావున నేటి దురాక్రమణను ప్రతిఘటించే కార్యక్రమం కూడా ప్రజా ఉద్యమ స్వరూ పం దాల్చవలెనంటే యువకులే దానికి వెన్నెముకగా నిలువక తప్పదు. దేశ రక్షణ కార్యక్రమంలో యువకులు ఏం చేయాలో చెప్పాలంటే, ఇంతవరకు యువకులేం చేస్తూ వచ్చారో క్లుప్తంగా సమీక్షించడం అసంగతం కాదనుకుంటాను. స్వాతంత్ర్యాన్ని ఒకసారి సాధించామంటే చాలు, అది ఎల్లకాలం సుస్థిరంగా తనంత తానే ఉంటుందన్న భావం మన దేశంలో కనీసం పరోక్షంగానైనా ప్రబలిందని అంగీకరించాలి. స్వాతంత్ర్య సముపార్జనం సందర్భంలో అశేష త్యాగాలు చేసి అచంచల దీక్షను ప్రదర్శించిన దేశ సేవకులెందరో రంగం నుంచి రాలిపోవడమో, తప్పుకోవడమో జరిగింది. నేటి యువకుల్లో చాలామంది స్వతం త్ర వాతావరణంలోనే జన్మించినవారు, బుద్ధి తెలిసినవారు. స్వాతంత్ర్య ఫలితాలకై పరస్పరం పోటీలు పడుతున్న సందర్భంలోనే వారి చైతన్యం ప్రారంభమైంది. వారు మల్లెపూలలా కనిపించే బియ్యాన్ని మాత్రమే చూశారు. కానీ ఎన్నిసార్లు దున్నితే, ఎన్ని నెలలు కష్టపడితే, ఎన్ని వడగండ్లను సహిస్తే, ఎన్ని కొడవళ్ళతో కోస్తే, చివరికి ఎన్ని రోకండ్లతో దంచితే ఆ బియ్యం తయారయ్యాయో తెలుసుకుంటేనే కాని వాటి విలువ తెలియదు. కావున భారత స్వాతంత్ర్య సమర చరిత్రను సమగ్రంగా తెలుసుకొని కేవలం మేధాపరంగానే కాక భావనాత్మకంగా నాటి త్యాగపూరిత వాతావరణంలో తాదాత్మ్యం పొందడం నేటి యువకుల ప్రథమ కర్తవ్యమైయున్నది.



విశాఖపట్నం పర్యటన లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేడాడ తిలక్ మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు పేడాడ రమణి కుమారి నివాసానికి చేరుకున్నారు. చైర్మన్ తిలక్ ను హృదయపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్లు డాక్టర్ సనపల రవీంద్ర భారత్, పైడి శ్రీను, సంపత రావు రామ్ సుందర్ రావు, విజయభాను బ్యూరో చీఫ్ చిన్నబాబు సనపల, మెట్ట చైతన్య పాల్గొన్నారు.

## కోవిడ్ మూడవ దశ వ్యాపించకుండా ముందస్తు చర్యలు చేపట్టండి

### - నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం : కోవిడ్ మహమ్మారి మూడవ దశ వ్యాప్తికి ఇప్పటినుండే ప్రత్యేక చర్యలు చేపట్టాలని జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె జివిఎంసి సమావేశ మందిరంలో డా. జి. సృజనతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ నియంత్రణకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ విస్తృతంగా వ్యాక్సినేషన్ వేయించాలని, కోవిడ్ పరీక్షలు చేసి వ్యాధి సోకిన వారికి ప్రత్యేకమైన వైద్యం అందించాలని, జివిఎంసి పరిధిలో ఉన్న అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పరీక్షకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకొని, కావలసిన మందులు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. నిర్ధారణ అయిన రోగిని హాస్పిటల్ కి తరలించుటకు 108, 104 వాహనాలను వార్డుల వారీగా సిద్ధం చేయాలని, వార్డుల వారీగా కంటైన్మెంట్ జోనులు ఏర్పాటు చేయాలని, బరియల్ గ్రౌండ్లో అందరికీ తెలిసే విధంగా దహనానికి అయ్యే ఖర్చులను నోటీస్ బోర్డ్ లో పెట్టాలన్నారు. జోనల పరిధిలోని హాస్పిటల్స్, వెంటిలేటర్లు, బెడ్లులను గతం కంటే అధికంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హైపోక్లోరైట్, బ్లీచింగ్, శానిటైజర్లు వంటివి నిల్వ చేసుకోవాలని, సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ వ్యాప్తి చెందకుండా తగు చర్యలు చేపట్టాలని, అందుకు ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫీవర్ సర్వే ఆపకుండా నిరంతరం సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అదనపు కమిషనర్ ఎ.వి.రమణి, డి.ఎం.ఒ.హెచ్. డా. సూర్యనారాయణ, ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి .శాస్త్రి, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, కోవిడ్ నోడల్ ఆఫీసరు డా. మురళి మోహన్, సిసిపి. విద్యుల్లత, ఎ.డి.హెచ్. ఎం. దామోదర రావు, పి.డి.(యు.సి.డి.) వై.ఎస్.ఆర్. శ్రీనివాస రావు, చీఫ్ వెటర్నరి డా. కిషోర్, జోనల్ కమిషనర్లు, వార్డు ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎకో సెన్సిటివ్ జోన్‌గా సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ సరిహద్దు ప్రాంతాలు.. కేంద్రం ఆమోదం

దిల్లీ: నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ సరిహద్దు వెలుపల విస్తరించిన రిజర్వు ప్రాంతాలను ఎకో సెన్సిటివ్ జోన్‌గా కేంద్ర అటవీ శాఖ గుర్తించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించింది. టైగర్ రిజర్వ్ సరిహద్దుల నుంచి మొదలై 2,149 చదరపు కిలోమీటర్ల మేర ప్రాంతాన్ని కొత్తగా ఎకో సెన్సిటివ్ జోన్‌గా గుర్తించినట్టు ఏపీ పీసీసీఎఫ్ ప్రతీప్ కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ 3,727.82 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉంది. కొత్తగా మరో 2,149.68 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని ఎకో సెన్సిటివ్ జోన్‌గా కేంద్రం గుర్తించినట్టు వివరించారు. టైగర్ రిజర్వ్ సరిహద్దుల నుంచి మొదలై 26 కిలోమీటర్ల దూరం వరకూ ఎకో సెన్సిటివ్ జోన్‌గా గుర్తించాలని ఏపీ ప్రభుత్వం కేంద్ర అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం 47వ ఎకో సెన్సిటివ్ జోన్ నిపుణుల కమిటీ సమావేశంలో దీన్ని ఆమోదించినట్టుగా ప్రతీప్ కుమార్ తెలిపారు.

## కవి సమయం

### సత్పురుషులు

తమ పనులను కూడా విడిచి
పరుల కార్యములను చేయువారు సత్పురుషులు
తమకు కార్యభంగము కలుగక
పరుల కార్యములను చేయువారు మధ్యములు
తమ కార్యముల కొరకు
పరుల కార్యములను భంగం చేయువారు రాక్షసులు
తమకు ఏ ప్రయోజనం లేకున్నా
పరుల కార్యములను భంగం చేయువారు నామరహితులు
పుట్టలోని చెదవలె నిరర్ధకులు
అతి పవిత్రము, నశ్వేరము, దుర్లభము
మానవ జన్మకు సార్ధకము, దివ్యత్వము
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యము


...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : ఏకాదశి రా.12.08; మూల రా.12.14; వ.ఉ.9.16ల 10.45; వ.రా.10.44ల 12.13.

బుధవారం 18-08-2021

**మేషం :** మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిధునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి.
**సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహ కరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు. ప్రత్యర్థులు ఎత్తులు తెలిసేదాకా మీ నిర్ణయాలను వెల్లడించక పోవడం శ్రేయస్కరం.వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలను ఇస్తాయి,



## శుభ ఫలితాలనిచ్చే సుబ్రమణ్యస్వామి

### సంకీర్తన

ఒకే శరీరంలో ఆరుముఖాలు పన్నెండు చేతులు గల కార్తికేయునికి సహాయకులుగా పార్వతిదేవి నూపురం నుంచి తొమ్మిది మంది వీరులు జనించారు. వీరబాహు, వీరకేసరి, వీర మహేంద్ర, వీర మహేశ్వర, వీర పురంధర, వీర రాక్షస, వీర మార్తాండ, వీరాంతక, వీర ధీర అని వారిని పిల్వడం జరుగుతోంది. విష్ణు ఆదేశం మేరకు శివుడు ఆ బాలుని నుంచి ప్రణవోపదేశం పొందాడు. ఆ కారణంగా సుబ్రహ్మణ్యేశ్వరుడికి, శివగురు, స్వామినాథ, దేశిక అనే పేర్లు వచ్చాయి. కుమారస్వామి ఇంద్రుని కుమార్తె అయిన దేవయానిని, శివమూర్తి కుమార్తె వల్లీదేవిని వివాహమాడాడు. అలాగే ఆ స్వామి నెమలిన తన వాహనంగానూ, కోడి పుంజును తన ధ్వజంగానూ చేసుకున్నాడు. ఆ కారణంగా స్వామి శిఖివాహనుడు, కుక్కుట ధ్వజుడయ్యాడు. సుమ్రహ్మణ్యేశ్వ రుడి ధ్వజమందు కోడి పుంజు ఉంటుంది. కో అనే ధ్వని ప్రణవమును సూచిస్తుంది. జ్ఞాన భానూదయము నకు ధ్వని సంకేతం. అలాగే స్వామి వాహనమైన నెమలి పురివిప్పి నర్తించునపుడు ఓంకార రూపంలో ఉంటుంది. ఆ కారణంగా స్వామిని ప్రణవ స్వరూపుడిగా చెబుతారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని సేవించే సమయంలో ఉరగేశ్వ రాయనమః మహోరణాయనమః అని కీర్తించడం జరుగుతోంది. వల్లీదేవి స్వరూపంలో ఉన్నదని, స్వామి కూడా సర్ప రూపంలో ఉంటాడని పురాణాల ద్వారా అవగతమవుతోంది.తెలుగు రాష్ట్రాలలో సుబ్రహ్మణ్య షష్టి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కుంటారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ పర్వదినం రోజున స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. సుబ్రహ్మణ్య షష్టిరోజున వేకువజామునే నిద్రలేచి తలంటు స్నానం చేస్తారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరునికి సమర్పించడానికి చిలీ (నువ్వులు, బెల్లంతో కలగలిపినది) తయారుచేసి, కొబ్బరికాయలు, అరటిపళ్ళు, పాలు, కోడిగుడ్లతో బయలుదేరుతారు. సుబ్రహ్మణ్యే శ్వరుడు సర్పాకారుడు కావడంవల్ల సమీప ప్రాంతాలలో ఉన్న పుట్టలకు చేరుకుని పుట్టను శుద్ధిచేసి, పసుపు, కుంకుమ బొట్లు, అందమైన ముగ్గులతో అలంకరిస్తారు. అనంతరం, పాలు కోడి గుడ్లను పుట్టలలోవేసి, ప్రసాదాలను, కొబ్బరి కాయలను నివేదిస్తారు. స్వామిని భక్తితో పూజిస్తూ, భజన గీతాలు, భక్తి పాటలతో కీర్తిస్తారు. అనంతరం పుట్ట మన్నును తమ చెవులకు రాసుకుంటారు. అలా చేయడంవల్ల తమకు చెవికి సంబంధించిన వ్యాధులు దరిచేరవని నమ్ముతారు.అలాగే మహిళా భక్తులు, పుట్టలో పాలుపోసి, పుట్ట చుట్టూ భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేస్తారు. సంతాన ప్రాప్తికోసం స్వామిని మనసావాచా ఆరాధిస్తారు. పిల్లలు, స్వామికి ప్రణామాలు అర్పించి మందుగుండు సామాను కాలుస్తారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే సుబ్రహ్మణ్య ఆరాధన శక్తిని, ఐశ్వర్య మహద్భా గ్యాలను కల్గిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. ఆ సుబ్రహ్మణ్యే శ్వరుని అపార కృపా రసామృతం అందరిమీదా వెల్లివిరియాలని మనసావాచా అందరూ పూజిస్తారు.

**కుజదోష నివారణకు** : పార్వతీపరమేశ్వరుల మంగళ˜రమె%న ప్రేమకు, అనుగ్రహానికి ఐక్యరూపం సుబ్రహ్మణ్య స్వామి. స్వామి అనే నామధేయం కేవలం సుబ్రహ్మణ్యానికి సొంతం. దేవసేనాధిపతిగా, సకల దేవగణాల చేత పూజలందుకునే దె%వం కుమారస్వామి అని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి షణ్ముఖుని అనుగ్రహం పొందగలిగితే స్కంద పంచమి, కుమార షష్టి రోజున స్వామని పూజించాలి. కుమారస్వామని పూజిస్తే గౌరీశంకరుల కటాక్షం మనకు లభించినట్టేనని పురాణాలు చెబుతున్నాయి. శివపార్వతుల తనయుడైన కుమారస్వామి గంగాదేవి గర్భంలో పెరిగాడు. ఆమె భరించ లేకపోవడంతో, ఆ శిశువు రెల్లుపొదల్లో జారిపడింది. ఆ శిశువును కృత్తికా దేవతలు ఆరుగురు స్తన్యమిచ్చి పెంచారు.

జారిపడినందున ఆ శిశువునకు స్కందుడని, రెల్లుగడ్డిలో ఆవిర్భవించడంతో శరవణుడని, కృత్తికా దేవతలు పెంచడంతో కార్తికేయుడని కుమారస్వామి అని పిలుస్తారు. ఇక సుబ్రహ్మ ణ్యునికి ఉన్న ఆరుముఖాలకు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆరు ముఖాల స్వామిగా ఆనందదాయ కుడిగా స్వామి కరుణా మయుడిగా భక్తులచే నీరాజనాలు అందు కుంటున్నాడు. అందుచేత ఆషాడ మాస శుక్లపక్ష పంచమి, షష్టి పుణ్యదినాల్లో భక్తులు స్వామిని విశేషంగా సేవిస్తారు.

# దళిత విద్యార్థిని రమ్య కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతాం

**- అరకు పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు తామర్ల సత్యనారాయణ**




పాడేరు : స్వాతంత్ర దినోత్సవం నాడు గుంటూరు జిల్లాలో దళిత విద్యార్థినిని అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనకు సంబం ధించి రాష్ట్రంలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందని, తక్షణమే విద్యార్థిని రమ్యను హత్య చేసిన దుండగులను ఉరి వేయాలి. విద్యార్థిని కుటుంబానికి వెంటనే రమ్య కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేస్తూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో... హుకుంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ, నారా లోకేష్ బాబు టీఎన్ఎస్ఎఫ్ అండగా ఉంటూ న్యాయం జరిగే వరకు పోరాడు తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ ఎస్ఎఫ్ నాయకులు దూడ్డు వినోద్ కుమార్, చప్పాలి శంకర్, నందిష్ కుమార్, రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మపాలెంలో
# రెండో విడత జగనన్న విద్యాకానుక పంపిణీ



పరవాడ : నాడు నేడు కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముత్యాలమ్మపాలెం, దిబ్బ పాలెం స్కూళ్ల లో జగనన్నువిద్యా కానుక కిట్లును విద్యార్థి విద్యార్థు లకు మంగళవారము ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల సుజాత ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం చదువుకు పేదరికం అడ్డు కాకూడదని ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పరితపిస్తున్నారనీ మనబడి నాడు-నేడు ద్వారా, రెండవ విడత జగనన్న విద్యాకానుక కిట్ల్ లను విద్యార్థులకు అందిస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని నాడు నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ స్కూల్స్ దీటుగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా కార్పొరేట్ స్కూల్స్ దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగనన్న కి దక్కుతుందని పేర్కొన్నారు.

ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ చింతకాయల ముత్యాలు, మాజీ ఎంపీటీసి చింతకాయల అమ్మోరు, మాజీ కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ సురాడ ముత్యాలరావు, మైలపల్లి అప్పన్న, మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లి దండ్రులు, స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోవుల పరిరక్షణే ధ్యేయం
# దేశీయ దూడలు తోనే పుణ్యం : ఇఓ సూర్య కళ

**- గోశాల నిర్వహణ భారంగా వుంది - ట్రస్టు బోర్డు సభ్యులు సూరిసెట్టి, నరసింహం నాయుడు**



సింహాచలం : అప్పన్న స్వామికి భక్తులు సమర్పించు కుంటున్న కోడె దూడల మొక్కు అధికారులకు చిక్కులు తెచ్చి పెడుతున్నాయి. ఇంట పుట్టిన దూడను అప్పన్న కు సమర్పిస్తే చాలు అన్నట్లు భక్తులు ఆపై వాటిని సంరక్షణ చేయలేక అధికారులు ఇక్కట్లు పడుతున్నారు ఇటీవల కొన్ని లేగ దూడలు అప్పన్న గోశాలలో చనిపోయాయి.భక్తులు ఆధ్యాత్మిక వదుకు వాటిని అనుమానాస్పద మరణాలు గా అధికారులు పట్టించుకోక చనిపోయాయి అని ఆరోపిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఇఓ సూర్య కళ ట్రస్టు బోర్డు సభ్యులు మంగళ వారం మీడియా సమావేశం నిర్వహించారు.ప్రధానంగా భక్తుల మనోభావాలను గౌరవిస్తామని, అయితే జెర్సీ, సంకర జాతి లేగ దూడల వలన అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నట్లు ఇఓ చెప్పు కొచ్చారు. పాలు తాగే దూడలను తీసుకొచ్చి సింహాచలం లో ఒదిలేయటం భక్తులకు తగదన్నారు.అదే కోవలో అనారోగ్యం తో వున్న కొన్ని దూడలు గోశాలలో చనిపోయినట్లు ఇఓ స్పష్టం చేశారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు, భక్తులు,హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధుల సూచనలు, సలహాల మేరకు త్వరలో శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఇఓ చెప్పారు.

**గోశాల నిర్వహణ భారంగా వుంది: ట్రస్టీలు**

ఈ సమావేశంలో పాల్గొన్న ట్రస్టు బోర్డు సభ్యులు సూరు శెట్టి సూరిబాబు, నరసింహం నాయుడు మాట్లాడుతూ నిత్యం వేలాది దూడలు సింహాచలం రావటంతో వాటన్నిటి పోషణ దేవస్థానం కు కష్టంగా ఉందని వీరన్నారు. జెర్సీ సంకర జాతి దూడల నిర్వహణ సాధ్యం కాదని అయినా వాటిని దళారులు వదించకుండా చర్యలుతీసుకుంటున్నామన్నారు.విశ్వ హిందు పరిషద్ ప్రతినిధి పూడి పెద్ది శర్మ మాట్లాడుతూ భక్తులు జాతీయ దూడలను మాత్రమే తేవాలని ఉద్యమిస్తామని చెప్పారు. గోశాల పశు వైద్య అధికారి గణేష్ మాట్లాడుతూ చనిపోయిన దూడలు అనారోగ్యం వలనే చనిపోయాయి అని ధృవీకరించారు.

# విదేశీ విద్యార్థులకు వాక్సినేషన్ ప్రక్రియ ప్రారంభం

-రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్



ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యను అభ్యస్తున్న విదేశీ విద్యార్థులకు రెండో దశ వాక్సినేషన్ కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. ఉదయం నుంచి వర్సిటీలో వివిధ దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులకు వాక్సిన్ అందించారు. తమకు రెండు డోసులు వాక్సిన్ ఉచితంగా ప్రభుత్వం అందించడం పట్ల విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రవిశ్వవిద్యాలయం సంయుక్తంగా చొరవ చూపి తమకు వాక్సినేషన్ చేయడం పట్ల వీరు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తూ వాక్సినేషన్ చేయడానికి సహకారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి, ఎంపీ విజయ సాయి రెడ్డిలకు విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలిపారు. వాక్సినేషన్ కేంద్రాన్ని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిషమోహన్ ఉదయం సందర్శించారు. వాక్సినేషన్ చేసుకున్న విద్యార్థులతో మాట్లాడి, వారి అనుభవాలను తెలుసుకున్నారు. వర్సిటీ పరంగా తమకు వాక్సిన్ వేయించడం పట్ల వీరంతా కృతజ్ఞతలు తెలిపారు.

తమ ఆరోగ్య బధ్రతకు విశ్వవిద్యాలయం అధికారులు చూపుతున్న శ్రద్ద నిరుపమానమని వారు రిజిస్ట్రార్‌కు తెలిపారు. తొలిరోజు సుమారు 800 మందల మందికిపైగా విదేశీ విద్యార్థులకు, ఉద్యోగులకు వాక్సిననేషన్ జరిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి కె.ఎస్.ఎన్ మూర్తి, సిఎస్ఓ మహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుందరపు శ్రీనువాస్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ హాజరు**





పరవాడ : వైసీపీ జిల్లా యువజన విభాగం ప్రదానకార్యదర్శి మరియు మాతృమూర్తి కన్స ట్రక్షన్స్ అధినేత అయిన సుందరపు శ్రీనువాస్ జన్మదిన వేడుకులు మంగళవారము అయన కార్యలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరైన్నారు. స్దానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ ,నాయకులు, కార్యకర్తలు మద్య సుందరపు శ్రీనువాస్ కేక్ కట్ చేసి తినిపించారు.అయనకుజన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ మాట్లడుతూ సుందరపు శ్రీనువాస్ ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరిపికోవాలి అని రానున్న రోజుల్లోఅయన మరిన్నీ ఉన్నతపదవులు అవరోధించాలి అని అకాక్షించారు. అనంతరము శ్రీనువాస్ కుటుంబ సభ్యులునూ దుశాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు కార్పోరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ ,79వ వార్డు వైసిపి సినియర్ నాయకులు,మాజీ ఎంపిటిసి సభ్యులు సుందరపు అప్పారావు,నర్సింగ్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెదవాల్తేరు జివియంసి ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు
# జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ



విశాఖపట్నం : మన కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు పెదవాల్తేరు జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల నందు జగనన్న విద్యా కానుక కిట్లను పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, కండరపు రామారావు, మాధు మంగరాజు, వాకాడ బాపిరెడ్డి, రంగాల శివ, మద్ది లక్ష్మణ్ రెడ్డి, బర్ల మంగరాజు, దుంప రవి మరియు స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రమాదాలతో పొంచి ఉన్న ఘాట్‌రోడ్డు



అనంతగిరి : అనంతగిరి మండలం లో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో చిలకలగెడ్డ నుండి అరకు వెళ్లే వరకు రోడ్డు చుట్టుపక్కల వర్షపు నీటితో గుంతల మయం అయింది. అలాగే రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు లేవు. కొండ చరియలు విరిగి రోడ్డు మీద పడుతున్నాయి దీంతో ఎప్పుడు ప్రమాదమూ పొంచి ఉంది. రోడ్డుకు ఇరువైపులా చెట్లతో అక్కడక్కడ కమ్మేయడం జరిగింది. దీని వలన డ్రైవర్లు మలుపులు వద్ద డ్రైవింగ్ చేసేటప్పుడు పలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలియ జేస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పుడు ఎలా ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ప్రజలు వాహనదారులు తమ యొక్క ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు రవాణా శాఖ వారు దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యల వల్ల ఘాట్రోడ్లో ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కరించాలని అలాగే గత రెండు సంవత్సరాల కిందట టైడా జంగిల్ బెల్స్ ముందు ఒక మలుపు వద్ద ఒక పెద్ద బండరాయి రోడ్డు మీదకు వచ్చింది అయితే 2.సంవత్సరాలు కావస్తుంది ఎవరు కూడా పట్టించుకోలేదు ఎంతో మంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ఇదే రోడ్డుపై రావడం పోవడం జరుగుతుంది.

కానీ ఇంతవరకు ఈ బండరాయిని ఎవరు పట్టించుకోలేదు దీని వల్ల వర్షం కురిసే టప్పుడ ప్రయాణం చాలా ప్రమాదకరం డ్రైవింగ్ చేసినప్పుడు దగ్గరికి వచ్చే వరకు ఈ బండ రాయి కనిపించట్లేదని డ్రైవర్లు, ప్రజలు వాహనదారులు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి శెట్టి.రాజును కలిసి ఈవిషయం తెలిపారు. దీనిపై అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని శెట్టి రాజు కోరారు.

# గబ్బాడ లో ప్రయోగాత్మకంగా వరి పంట



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) + రైతు భరోసా కేంద్రం పరిధిలో ఊట రాజబాబు వరి పొలంలో వరుసలలో ప్రయోగాత్మకంగా వేయటం జరిగిందని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటరమణ తెలిపారు.మంగళవారం గబ్బాడ లో రాజస్థాన్ యూనివర్సిటీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి నారును ప్రధాన పొలంలో తాడు కట్టి నాటడం జరిగింది..ఈ విధంగా నాటడం వలన వరి కుదుళ్ళ మధ్య దూరం పెరిగి పిలకలు అధికంగా వస్తాయని,గాలి ,వెలుతురు సరిగ్గా ప్రసారించటం వలన పంట ఆరోగ్య వంతంగా పెరిగి అధిక దిగుబడి వస్తాయన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ కె.శ్రీనివాస్ హాజరవటం జరిగిం దన్నారు.నాటిన మూడు రోజుల్లోపు ప్రిటిలక్లోర్ లేదా బ్యూట క్లోర్ వంటి మందులను వాడి కలుపు నివారణ చేసుకోవచ్చని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాజస్థాన్ డి ఆర్ కే యన్ మోడీ యూనివర్సిటీ కి చెందిన వ్యవసాయ విద్యార్థులు పాల్గొని స్వయంగా వరి పంటను నాటి చూపించారు..మరో 3 నెలలు గబ్బాడ రైతు భరోసా కేంద్రం పరిధిలో వివిధ పంటలపై ప్రయోగాలు నిర్వహిస్తామని తెలిపారు..

# కొండకర్లలో
# వైఎస్ఆర్ పొలంబడి

అచ్యుతాపురం : మండలంలో కొండకర్ల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో మంగళవారం వై ఎస్ ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు .

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవశాఖాధికారి పి రంగాచారి మాట్లాడుతూ రైతులు నాట్లు వేసే ముందు ఆకు చివర త్రుంచి పొలంలోనే త్రొక్కివేయడం వలన రైతులకు పురుగుమందు ఖర్చు, కూలి ఖర్చు రెండు బస్తాల దిగబడి , సుమారు రూ . 4000 ఆదా అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆర్ ఎ డబ్ల్యూ ఈ పి విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అసమర్ధత వల్లే రమ్య హత్య

- రమ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- నారా లోకేష్, టీడీపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : హుకుంపేట మండల కేంద్రం డాక్టర్ బి.అర్. అంబేద్కర్ విగ్రహం వద్ద గుంటూరు జిల్లా విద్యార్థి నల్లపు రమ్య హత్యకు నిరసనగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్, మాజీ మంత్రులు, ప్రతిపాటి, పుల్లారావు, నక్క ఆనంద బాబు, మరియు టీడీపీ నాయకులు అక్రమ అరెస్టులకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద అక్రమ అరెస్టులకు ఖండిస్తూ నల్ల బెడ్జలు ధరించి నిరశన తెలిపారు ఈ సందర్భంగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున పట్టపగలు గుంటూరు పెదకాకాని మెయిన్ రోడ్డు లో పట్టపగలు విద్యార్ది నల్లపు రమ్య హత్యా జరగడం ప్రభుత్వ వైఫల్యం అర్ధ రాత్రి అడది ఒంటరిగా తిరిగి వచ్చినప్పుడే అసలైన స్వాతంత్ర్యం అని మహాత్మా గాంధీ అన్నారు కానీ స్వాతంత్ర్యం దినోత్సవం రోజున పట్టపగలు నడిరోడ్డుపై హత్య జరగడం ప్రభుత్వ అసమర్ధ పాలనకు నిదర్శనం కాదా విద్యార్ది రమ్య కుటుంబాన్ని కోటి రూపాయలు ఎక్స్ గ్రేసియ చెలించలి హత్యకు కారకులైన వారిని కట్టినంగా శిక్షించాలని రమ్య కుటుంబాన్ని పరామర్శిం చడనికి ఓదర్శడానికి రమ్య మృతికి కారణాలు తెలుసుకోవడానికి వెళ్ళినా నారా లోకేష్,మరియు టిడిపి మాజీ మంత్రులు అరెస్ట్ చేయడం దాడి చేయటం ఆ ప్రజాస్వామ్యం కాదా టిడిపి నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని ఈ ప్రభుత్వం లో కక్ష్యాలు పెరిగిపోతున్నాయని ప్రజలందరు గమనిస్తున్నారని ఈ ప్రభుత్వానికి గుణ పాఠం తప్పదని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు,మండల జనరల్ సెక్రెటరీ సిరగం సూర్యకాంతం సర్పంచులు బాకూరు వెంకటరమణ రాజు, పాంగి పాండురంగ స్వామి జెడ్పీటీసీ అభ్యర్థి సాగర సుబ్బారావు, ఎంపీటీసీ అభ్యర్థులు శశి భూషణ్, రమ్య, ఐటీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూడా వెంకటరావు, తెలుగు యువత నాయకులు కామేశ్వరరావు, టీడీపీ నాయకులు జ్ఞానప్రకాస్, సోమెలి,లక్ష్మాయ్య, వెంకటేష్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ డివిజన్‌లో 1,162 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు

- 1.20 శాతానికి తగ్గిన కోవిడ్ -19 పాజిటివిటీ - రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : గుడివాడ డివిజన్‌లో మంగళవారం ఒక్కరోజే 1,162 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. కృష్ణాజిల్లా గుడివాడ డివిజన్ లో కరోనా నిర్ధారణ పరీక్షలు, పాజిటివ్ కేసులు , పాజిటివిటీ శాతంపై మంత్రి కొడాలి నాని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ రూరల్ మండలంలో 42 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి వైరస్ సోకిందని తెలిపారు. గుడివాడ పట్టణంలో 171 మందికి పరీక్షలు నిర్వహించగా నలుగురికి కరోనా వైరస్ సోకిందన్నారు. ముదినేపల్లి మండలంలో 55 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఒకరికి కరోనా వైరస్ సోకిందన్నారు. పామర్రు మండలంలో 248 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా నలుగురికి వైరస్ సోకిందన్నారు. కైకలూరు మండలంలో 91 మందికి పరీక్షలు నిర్వహించగా ఒకరికి వైరస్ సోకిందన్నారు. పెదపారుపూడి మండలంలో 310 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి వైరస్ సోకినట్టు చెప్పారు. గుడ్లవల్లేరు మండలంలో 34 మందికి, కలిదిండి మండలంలో 120 మందికి, మండవల్లి మండ లంలో 55 మందికి, నందివాడ మండలంలో 36 మందికి పరీక్షలు నిర్వహించగా ఏ ఒక్కరికీ వైరస్ సోకలేదని చెప్పారు.

డివిజన్లో కరోనా పాజిటివిటీ రేటు 1.20 శాతానికి తగ్గిందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకురావడానికి శాయశక్తులా కృషి చేస్తాము

### ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మహిళా ఇంఛార్జి అధ్యక్షురాలు కె.ప్రమీలమ్మ




విశాఖపట్నం : రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకు రావడానికి శాయశక్తులా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మహిళా ఇంఛార్జి అధ్యక్షురాలు కె.ప్రమీలమ్మ అన్నారు. విశాఖ నగర మహిళా అధ్యక్షురాలు దేవర నాగ సునందా దేవి ఆధ్వర్యంలో మంగళవారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు మితిమీరిపోతున్నాయని నష్టపరి హారాలు ఇచ్చి చేతులు దులుపుకోకుండా శాశ్వత పరిష్కారంపై ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో హత్యలు అత్యాచారాలు అరికట్టాలంటే కేవలం కఠిన శిక్షలు, నష్టపరి హారాలు మార్గం కాదని, జులాయి గా తిరిగే ఆకతాయిలు, నేరచరిత్ర ఉన్నవారితో పాటు వారికి ఉండగా ఉన్న వారిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి బైండోవర్ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రజలపార్టీ అని పార్టీ సిద్ధాంతాలతో అన్నీ స్థాయిల్లో పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ హయాంలో కూడబెట్టిన ప్రజల సంపద, ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ ఖజానా నింపుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు ఆలోచనలపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాల పేరుతో కుడిచేతితో ఆడవాళ్లకు పదివేలు ఇచ్చి, మగవారి జేబులు ఖాళీ చేస్తోందన్నారు.ప్రజావ్యతిరేక విధానాలు మానుకోకపోతే ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. అనంతరం మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి హాజరైన మహిళా మణులతో ప్రమీలమ్మ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సమావేశంలో...

అనకాపల్లి అధ్యక్షురాలు సూర్యకుమారి, విజయనగరం జిల్లా అధ్యక్షురాలు ఎస్ లక్ష్మి, శ్రీకాకుళం మహిళా విభాగం అధ్యక్షురాలు ఈశ్వరి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రజియా బేగం, ప్రధాన కార్యదర్శులు ఎమ్.స్వర్ణ, పరమేశ్వరమ్మ, కార్యదర్శి మాధురి, నగర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పార్వతి,కార్యదర్శి అఫ్రోజ్ మరియు వరాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారిని కిడ్నాప్ చేసిన 5గురు నిందితులు అరెస్టు



విజయనగరం : 1వ పట్టణ పోలీసు స్టేషను పరిధిలో మెయిన్ రోడ్డులో వ్యాపారి దుండారాం చౌదరీ అలియాస్ రమేష్ అనే వ్యక్తిని ఆగష్టు 15న కిడ్నాప్ చేసిన 5గురు నిందితులను 1వ పట్టణ పోలీసులు అరెస్టు చేసినట్లుగా డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంగళవారం విజయనగరం డిఎస్పీ అనిల్ కుమార్ పులిపాటి వెల్లడించారు. వివరాల్లోకి వెళ్ళితే.. శ్రీకాకుళం జిల్లా రాజాంకు చెందిన పటిమీడ శివ సూర్య అనే వ్యక్తి విజయ నగరం పట్టణంలో ఒక బంగారు దుకాణంలో పని చేస్తూ, తన షాపుకు ఎదురుగా ఉన్న నావెల్టీ షాపు యజమాని నరపత్‌సింగ్ పురోహిత్ కుమార్తె పూజ అనే అమ్మాయిని, ప్రేమించి, పెద్దలు ప్రమేయం లేకుండా మే మాసంలో రిజిస్టర్ ఆఫీసులో వివాహం చేసుకున్నారు. ఈ విషయం నచ్చని నరపత్‌సింగ్ పురోహిత్ వారి స్వరాష్ట్రమైన రాజస్థాన్‌లో తన కుమార్తె కనిపించుట లేదని, రాజస్థాన్ కోర్టులో సెర్చ్ వారంటు దాఖలు చేయగా, అక్కడ కోర్టు వారు ఇచ్చిన ఆదేశాల మేరకు రాజస్థాన్ పోలీసులు శ్రీకాకుళం జిల్లా రాజాం వచ్చి, రాజాం పోలీసుల సహకారంతో నిందితుడు పటిమీడ శివ సూర్య ఇంటికి వెళ్ళి, అతను ఇంటిలో లేని సమయంలో సోదాలు నిర్వహించి, వారింటిలో ఉన్న పూజను తీసుకొని వెళ్ళిపోయినారు. నిందితుడు పటిమీడ శివ సూర్య (ఎ-1) తన భార్య పూజను తీసుకొని వెళ్ళిపోవుటకు తన భార్య పూజ తండ్రి నరపత్‌సింగ్ పురోహిత్ అనే వ్యక్తే కారణమని భావించి, తన తండ్రి శ్రీరామమూర్తి (ఎ-2), వారి వద్ద పని చేసే ముంగరి హరికృష్ణ (ఏ3), అతని స్నేహితుడు వంశీ (ఏ4), బావ తర్లాడ విశ్వేశ్వరరావు (ఏ5)ల సహకారంతో మూడు మోటారు సైకిళ్ళుపై రాజాం నుండి విజయ నగరం ఆగష్టు 15న వచ్చి, ముందుగా నరపత్ సింగ్ పురోహిత్ ఇంటికి వెళ్ళగా, అక్కడ పురోహిత్ ఇంటికి తాళం వేసి ఉండడం గమనించారు. అనంతరం, వారందరూ విజయనగరం మెయిన్ రోడ్డులోని మహేష్ నావెల్టీ షాపు వద్దకు వచ్చి చూడగా, షాపు గేటుకు తాళం వేసి ఉండడం గమనించారు. కానీ, షాపులో కొంతమంది వ్యక్తులు ఉండడం గమనించి, బలవంతంగా షాపులోకి వెళ్ళేందుకు ప్రయత్నించి, గేటు తాళాలు పగులగొట్టి, నరపత్‌సింగ్ పురోహిత్ మరియు వారి కుటుంబ సభ్యుల గురించి ప్రశ్నించారు. షాపులో ఉన్న వారు తమకు తెలియదని చెప్పడంతో నిందితులు (ఎ-1 నుండి ఎ-5) అక్కడ ఉన్న దుండారాం చౌదరీ అలియాస్ రమేష్ కత్తితో బెదిరిస్తూ, ఇనుప రాడ్డులతో కొట్టగా, వారిని అడ్డుకొనేందుకు దినేష్ దివాళి అనే వ్యక్తి ప్రయత్నించగా, అతడిని కూడా నిందితులు కొట్టి, గాయపర్చి దుండారాం చౌదరీ అలియాస్ రమేష్‌ను తమ వెంట తీసుకొని వెళ్ళిపోయినారు. ఈ విషయమై గౌతం పురోహిత్ డయల్ 100కు ఫోను చేయగా, పోలీసులు రంగప్రవేశం చేసారు. 1వ పట్టణ సిఐ జె.మురళి ఆధ్వర్యంలో ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, దుర్గా ప్రసాద్‌లను రెండు బృందాలుగా ఏర్పాటు చేశారు. ఈ బృందాలు నిందితుల పట్టుకొనేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, 24గంటల వ్యవధిలోనే కిడ్నాప్ మిస్టరీని చేధించారన్నారు. ఈ కేసులో క్రియాశీలకంగా పని చేసిన ఎస్ఐలు కృష్ణ ప్రసాద్, దుర్గా ప్రసాద్ మరియు ఇతర బృంద సభ్యులును డిఎస్పీ అభినందించారు. అరెస్టు చేసిన ఐదుగురు నిందితులను రిమాండుకు తరలిస్తున్నామని విజయనగరం డిఎస్పీ పి.అనిల్ కుమార్ తెలిపారు.

## క్షతగాత్రులకు వితరణ

### రావణాపల్లి రిజర్వాయర్ ఛైర్మన్ లాలం చిన అప్పారావు




విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : మున్సిపాలిటీ పరిధిలోని నందా రాజేష్ ఎస్సీ కాలనీకి చెందిన నర్సీపట్నం బైక్ యాక్సిడెంట్ లో వైజాగ్ కేజీహెచ్ లో తలకు తగిలిన తీవ్ర గాయంతో బాధపడుతున్న వ్యక్తికి - 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సాటి మనిషికి సహాయం చేయండి అని లాలం చిన అప్పారావు అందరికీ నమస్కారం చేసి కోరారు.

## పాడేరులోని శ్రీ గౌతమి స్కూల్ ప్రారంభోత్సవం



పాడేరు : పాడేరులోని శ్రీ గౌతమి స్కూల్ ప్రారంభోత్సవానికి హాజరై ముఖ్యఅతిథిగా ప్రారంభించిన గౌరవ శాసన సభ్యులు, పాడేరు నియోజక వర్గం, శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడికల్ బోర్డు సభ్యులు శ్రీ డా.తమర్భ నర్సింగరావు గారు. అనంతరం స్కూల్ ఆవరణలో లో పరిశీలించారు చాలా బాగుందని విద్యార్థులకు విద్య మంచి బోధన అందించాలని ఎమ్మెల్యే అన్నారు.

## విద్యా వ్యవస్థలో సంస్కరణలకు సీఎం జగన్మోహనరెడ్డి శ్రీకారం

- సమగ్ర వికాసమే లక్ష్యంగా బోధనలోనూ మార్పులు - విద్యారంగంలో సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ పథకాలు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ : విద్యా వ్యవస్థలో సంస్కరణలకు సీఎం జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షురాలు జీ రాజకుమారి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మ విద్య ద్వారా విద్యార్థులు ఆత్మస్థైర్యంతో జీవించాలనే లక్ష్యంతో గుడివాడ నియోజకవర్గం మండల కేంద్రమైన నందివాడలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో మూడేళ్ళ కిందట యోగా, ధ్యాన మందిర నిర్మాణానికి శంఖుస్థాపన చేశామన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో మందిర నిర్మాణం జరగలేదన్నారు. ఈ మందిరాన్ని నిర్మించేందుకు అనుమతి ఇప్పించాలని రాజకుమారి కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని చెప్పారు. దీనిలో భాగంగా మన బడి నాడు - నేడు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 45 వేల ప్రభుత్వ పాఠశాలలను మూడు దశల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తొలి దశలో సర్వ హంగులు సమకూర్చుకున్న స్కూళ్ళను సీఎం జగన్మోహనరెడ్డి ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. ప్రస్తుతం రెండవ విడత నాడు - నేడు పనులు జరుగుతున్నాయని చెప్పారు. నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా, మేజర్, మైనర్ రిపేర్లు, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు, విద్యుద్దీకరణ, విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డు, పాఠశాల మొత్తం పెయింటింగ్, ఇంగ్లీష్ ల్యాబ్, వంట గది, ప్రహరీగోడ నిర్మాణం జరుగుతున్నాయన్నారు. తొలి దశలో 15 వేల 715 స్కూళ్ళలో రూ. 3,669 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. తల్లిదండ్రుల పేదరికం కారణంగా ఏ ఒక్క చిన్నారి విద్యకు దూరం కాకూడదన్న లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తున్నారని చెప్పారు. 2020-21 విద్యా సంవత్సరంలో 44.48 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.15 వేలు చొప్పున రూ. 6,673 కోట్లను ప్రభుత్వం జమ చేసిందన్నారు. విద్యా బోధనలోనూ సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఫౌండేషన్ స్థాయి నుండే పిల్లలకు సమగ్ర వికాసమే లక్ష్యంగా బోధనలో నూతన మార్పులు చేస్తున్నారని చెప్పారు. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వం నాంది పలికిందని అన్నారు. విద్యార్థి సంపూర్ణ వికాసానికి విద్యతో పాటు మంచి పౌష్టికాహారం కూడా అవసరమని సీఎం జగన్మోహనరెడ్డి బలంగా నమ్మారని తెలిపారు. దీనిలో భాగంగానే మంచి పోషక విలువలున్న నాణ్యమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందిస్తున్నారని చెప్పారు. ఇందు కోసం రూ.1,100 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. విద్యాశాఖలో ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న అమ్మ ఒడి, మన బడి నాడు - నేడు , జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద తదితర కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నా యన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వ బడులు ఎలా ఉండాలి, విద్యార్థుల భవిష్యత్తును ఏ విధంగా పటిష్టంగా తీర్చిదిద్దాలనే దానిపై సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టమైన ఆలోచనతో ఉన్నారని మంత్రి కొడాలి నాని చెప్పారు.

## క్యాన్సర్ హస్పటల్ ను సందర్శించిన రౌతు శ్రీనువాస్




పరవాడ : టాటా క్యాన్సర్ హాస్పటల్ ను మన 79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ సందర్శించి డాక్టర్ ఉమేష్ మహంతి శెట్టి హాస్పిటల్ డైరెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే రోగులకు బస్సులు పూర్తిస్థాయిలో టాటా క్యాన్సర్ హాస్పిటల్ వద్ద ఆగేలా చేయాలని కోరారు.అలాగే సీఎస్ఆర్ నిధులు ద్వారా ,ధర్మ సత్రాలు , నిర్మించాలని ఆయన కోరారు.

దానికి కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ స్పందించి సంబంధిత అధికారు లతో మాట్లాడుతానని ఆయనకు హామీ ఇచ్చారు. డాక్టర్ మల్లేశ్వర రావు, ఏ .ఎం. హెచ్ .డాక్టర్ సుకుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు.




# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు



**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...



**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించు కోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.


**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.



**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరుస్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.

# బ్లాక్ హెడ్స్ నుంచి రక్షణ



చర్మంలో జీవక్రియలు సక్రమంగా జరగడానికి వీలుగా సెబాషియస్ గ్రంథి నూనె పదార్థాన్ని విడుదల చేస్తుంది. ఈ నూనె ఉత్పత్తి ఎక్కువైనప్పుడు దానికి చర్మంలోని మలిన పదార్థాలు కూడా తోడయి బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్‌గా ఏర్పడతాయి. ముఖం మీద చిన్న చిన్న నల్లటి మచ్చలు..ఇవంటే అమ్మాయిలకే కాదు, అబ్బాయిలకు కూడా హడలే. ఇది ముఖాలను అందవిహీనంగా చేయటమే కాదు..కొన్ని సార్లు మానసికంగా కూడా క్రుంగదీస్తాయి. వీటినే బ్లాక్ హెడ్స్ అంటుంటారు. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే, ఈ బ్లాక్ హెడ్స్‌ను నివారించడంలో పెద్ద కష్టమైన పనేమి కాదు. బ్లాక్ హెడ్స్ అంటే? మన చర్మం క్రింద సెబాసియస్ గ్లాండ్స్ ఉంటాయి. యుక్త వయస్సులో ఈ గ్లాండ్స్ చురుకుగా పనిచేస్తాయి. సెబమ్ అనే పదార్థాన్ని ఉత్పత్తి చేస్తాయి. దీని వల్ల చర్మంపై ఎర్రగా లేదా నల్లగా ఉండే పింపుల్స్ ఏర్పడతాయి. నల్లగా ఉండే పింపుల్స్‌ను బ్లాక్ హెడ్స్ అంటారు.

**ఇవి మామూలు పింపుల్స్ కన్నా పెద్దగా ఉంటాయి. ముఖంలో బ్లాక్ హెడ్స్ తొలగించేకారణాలేమిటి?**

మన చర్మానికి అవసరమైన పోషక పదార్థాలను అందచేసే క్రమంలో రక్తం నుంచి అదనంగా ఉండే నూనె పదార్థాలు, సెబమ్ మరికొన్ని రసాయన పదార్థాలు వెలువడతాయి. ఇవి చర్మ రంధ్రల నుంచి బయటకు వస్తాయి. బటయ ఉండే దుమ్ము, ధూళి కూడా ఇవి ఏర్పడటంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఇవి ఎక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా చేరుతుంది. ఆయిలీ స్కిన్ ఉన్నవారికి ఈ సమస్య మరింతగా ఉంటుంది.

**వాయుకాలుష్యం**

చర్మంలో బ్లాక్‌హెడ్స్ ఏర్పడడానికి దుమ్ముకూడా ఒక కారణం. చర్మంలో పేరుకున్న దుమ్ము కారణంగా బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీనికి నూనెకూడా జత కావడంతో బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. బ్లాక్‌హెడ్స్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ గిల్లకూడదు. దీనివల్ల పరిస్థితి మరింత విషమిస్తుంది. గిల్లడం వల్ల చర్మంపై ఉన్న బ్యాక్టీరియా చర్మంలోపలికి చొచ్చుకుపోయి మరింత హాని చేస్తుంది.

**ముల్లంగి విత్తనాలతో**

ముఖం-ముక్కు మీద బ్లాక్ హెడ్స్ నివారించే చిట్కాలు ముల్లంగి విత్తనాలను పేస్ట్‌లాచేసుకుని దాన్ని నీళ్లతో కలిపి ముఖానికి రాసుకోవాలి. 15 నిమిషాలపాటు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. మూడు నాలుగు కప్పుల నీటిని వేడిచేసి వాటికి రెండు టీ స్పూన్ల సోడా బైకార్బొనేట్ కలపాలి. ఓ టవల్‌ను ఈ నీటిలో ముంచి ముఖంపై ఉంచుకోవాలి. ఇలా ఐదారుసార్లు చేయాలి. ఇప్పుడు ఒక స్పూన్ పెరుగులో ఒక టీ స్పూన్ బియ్యం పిండిని కలుపుకుని బ్లాక్‌హెడ్స్ ఉన్నచోట రుద్దుకోవాలి. ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగే స్తేసరి.

**రోజ్‌వాటర్**

గంధపు చెక్క పొడికి రోజ్‌వాటర్ కలిపి ఆ పేస్ట్‌తో ముఖానికి ప్యాక్ వేసుకోవాలి. ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేయాలి. ఈ విధంగా చేయడం వల్ల బ్లాక్‌హెడ్స్ త గ్గడంతోపాటు చర్మం చల్లగా ఉంటుంది. ముఖం-ముక్కు మీద బ్లాక్ హెడ్స్ నివారించే చిట్కాలు నాలుగు టేబుల్ స్పూన్ల బేకింగ్‌సోడాకు ఒక టీ స్పూన్ డెడ్‌సీ సాల్ట్, రెండు స్పూన్ల నీటిని కలుపు కోవాలి. దీంతో చర్మాన్ని రుద్దుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఓట్‌మీల్ పౌడర్‌కు రోజ్‌వాటర్ కలుపుకుని ఆ పేస్ట్‌ను వేళ్లతో ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడుక్కుంటే సరిపోతుంది. సాధారణ చర్మతత్వం ఉన్నవారు ముల్తానీ మట్టికి రోజ్ వాటర్ కలుపుకుని చర్మంపై రాసుకోవాలి. దీనివల్ల బ్లాక్‌హెడ్స్ తగ్గిపోవడమే కాకుం డా చర్మం నున్నగా అవుతుంది.

**మెంతి ఆకుల పేస్ట్**

మెంతి ఆకులను పేస్ట్‌లా దాన్ని చర్మంపై రాసుకోవాలి. 15 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేయాలి. ప్రతిరాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే కొన్ని రోజుల్లోనే బ్లాక్‌హెడ్స్ తగ్గిపోతాయి. పెరుగులో నల్లమిరియాల పొడివేసి బాగా కలిపి దాన్ని ముఖానికి రాసుకోవాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడుక్కుంటే సరిపోతుంది.


**కొత్తిమీర రసం** తాజా కొత్తిమీర ఆకుల నుంచి తీసిన రసం ఓ టేబుల్‌స్పూన్, పసుపు అర టీ స్పూన్ తీసుకుని ఈ మిశ్రమాన్ని పడుకునే ముందు రాసుకోవాలి. ఉదయం లేచిన వెంటనే కడుక్కోవాలి. ఇలా ఓ వారం చేస్తే మంచి ఫలితాలు కన్పిస్తాయి. **ద్రాక్ష గుజ్జు**

ద్రాక్షపండ్ల గుజ్జును బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతంలో రాసుకోవాలి. ఆరిన తర్వాత గోరువెచ్చటి నీటితో కడు క్కుంటే సరిపోతుంది. 8. ఒక టేబుల్ స్పూన్ నిమ్మర సాన్ని, ఒక టేబుల్ స్పూన్ దాల్చినచెక్క పొడిని కలుపు కుని పడుకునే ముందు ముఖానికి రాసుకుని ఉద యాన్నే కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

# అధిక బరువును... తగ్గించుకునే మార్గాలు

ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఊబకాయంతో అధిక క్యాలరీలతో బాధపడుతున్నారు. మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల ద్వారా మన శరీరానికి ఎన్ని క్యాలరీలను చేరవేస్తున్నాము? ఎన్ని క్యాలరీలు ఖర్చు అవుతున్నాయి అని తెలుసుకుంటే ఆశ్చర్యం కలగక మానదు. మరియు ప్రతి రోజూ మన శరీరానికి చేరే అదనపు క్యాలరీలను వేగంగా ఏవిధంగా బర్న్ చేయాలి అన్న విషయంలో ఆశ్చర్యం కలుగుతుంది. మనం చేసే ప్రతి పనికీ ఎంతో కొంత ఎనర్జీ అవసరం అవుతుంది మరియు కొంత మొత్తంలో మాత్రమే క్యాలరీలు కరుగుతాయి.

బరువు తగ్గించే టాప్ 16 లోక్యాలరీ ఇండియన్ ఫుడ్స్...! మనం ఎక్కువ క్యాలరీలున్న ఫుడ్ తీసు కోవడం వల్ల, ఎక్సెస్ క్యాలరీలను కరిగించుకోవడానికి అదనపు వ్యాయామాలు చేపట్టడం జరుగుతుంది కానీ, లేదంటే శరీరంలో కొవ్వు నిల్వలు ఉండవు. అయితే, దురదృష్టవశాత్తు, మనలో చాలా మంది బిజీ షెడ్యులల్లో వ్యాయామం చేయడానికి కూడా తగినంత సమయం లేదని వ్యాయామం చేయరు. నిద్రాభంగం కలిగించే 10 హైక్యాలరీ ఫుడ్స్ కు చెక్ పెట్టండి మరి అదనపు క్యాలరీలను ఎలా బర్న్ చేయాలి? మీకోసం కొన్ని క్రేజీ పనుల ద్వారా క్యాలరీలను బర్న్ చేసుకోవచ్చు. ఈ క్రింది లిస్ట్ లో తెలిపిన క్రేజీ పనుల వల్ల వ్యాయామం కంటే ఎక్కువ క్యాలరీలను తగ్గించుకోవచ్చు...




**1:** మంచి ఫన్నీ జోక్స్ చెప్పుకొని 5-10నిముషాలు బిగ్గరగా నవ్వడం వల్ల మన శరీరంలో దరిదాపు 40 క్యాలరీలు ఖర్చు అవుతాయి.

**2:** రొమాటింక్ గా ఉండాలి. పాట్నర్‌తో శృంగారంలో పాల్గొనడం అనేది శరారీనికి ఒక మంచి వ్యాయామం వంటిది. పడకగదిలో 30 నిముషాలు పాట్నర్ తో గడపడం వల్ల శరీరంలో 200 క్యాలరీలు కరుగుతాయి.

**3:** 5 ఇష్టపడి పెట్టే ముద్దు వల్ల కనీసం 5 క్యాలరీలు తగ్గుతాయి.

**4:** మీరు ఎప్పుడూ చూయింగ్ గమ్ తినే అలవాటు ఉంటే? మీకో మంచి శుభవార్త...ఒక గంట సేపు చూయింగ్ గమ్ నమలడం వల్ల ఒంట్లో 11 క్యాలరీలను తగ్గించుకోవచ్చు.

**5:** మీ గర్ల్ ఫ్రెండ్ కు ఒక గంట సేపు టెక్స్ట మెసేజులు చేస్తుంటే చాలు 40 క్యాలరీలు తగ్గించు కోవచ్చు.




**6:** మీ ఇంట్లో పెంపుడు జంతువులుంటే వాటిని బయటకు తీసుకెళ్ళడం ద్వారా చాలా సుల భంగా ఒక గంటకు 200 క్యాలరీలను కరిగించు కోవచ్చు.

**7:** మీ పార్ట్నర్ ను 60నిముషాలు హగ్ చేసుకోవడం వల్ల 60 క్యాలరీలు బర్న్ అవుతాయి.

**8:** ఎక్కువ సమయం కూర్చొనే వారికంటే ఎక్కువగా తిరిగాడే వారిలో 25శాతం క్యాలరీలు బర్న్ అవుతాయి.

**9:** మీ పాట్నర్ తో కల్సి 15 నిముషాలు డ్యాన్స్ చేయడం వల్ల 75 కంటె ఎక్కుంగానే క్యాలరీలు బర్న్ అవుతాయి.

**10:** షాపింగ్ వెళ్ళినప్పుడు, రోటరీని 30 గంట పాటు ఇటు అటు తిప్పడం వల్ల సులభంగా వంద క్యాలరీలు బర్న్ అవుతాయి.



# ముట్టుకుంటే కరెంటుషాక్ కొట్టే చేప!



చేపలను పట్టుకుంటే కరెంటు షాక్ కొడుతుందని చెబితే బహుశా ఎవరూ నమ్మరేమో కదూ.. అయితే ఇది పచ్చినిజం. ఉత్తర అట్లాంటిక్ మహాసముద్రంలో నివసించే కాట్ ఫిష్ అని పిలువబడే చేప తనను పట్టుకున్న వారికి దాదాపు 300 వోల్టుల కరెంటు రుచిని చక్కగా చూపిస్తుంది. అయితే దీని పరిమా ణం చాలా తక్కువ ఉంటుంది కాబట్టి ఈ శక్తిని చేప శత్రువుల బారినుంచి తప్పించుకోవడానికి లేదా ఆహార సంపాదను ఉపయోగిస్తుంది. అందుకే ఈసారి నీళ్లలో దిగినప్పుడే ఏచేపనంటే ఆ చేపను పట్టుకోవ డానికి ప్రయత్నించకండి కరెంటు కొడుతుంది.

# లిఊటుస్న్షౌష ఖీలిఊఖీక్ష్మ దీఘ్టోవి ెర్లీఊష ఋూ ల్హా...

ప్రస్తుత రోజుల్లో చాలా మంది మలబద్దక సమస్యతో బాధపడుతున్నారు . మలబద్దం వల్ల దీర్ఘకాలంలో చాలా సమస్యలు ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్దక సమస్యకు ప్రధాణ కారణం పౌష్టికాహార లోపం, మరియు ఒత్తిడి. ఈ సమస్యను నివారించు కోవడానికి కొన్ని ప్రత్యేకమైన ఆహారాలున్నాయి. వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం మంచిది. మలబద్దకం దీర్ఘకాలిక సమస్యగా మారినప్పుడు, డాక్టర్ ను సంప్రదించడం చాలా మంచిది మరియు డాక్టర్ ను కలవడం వల్ల డైజెస్టివ్ సమస్యను డయోగ్నస్డ్ సమస్యను నివారించుకోవచ్చు. మలబద్దకం సమస్య ను నేచురల్ గా తగ్గించుకోవడానికి మనం రెగ్యులర్ గా తీసుకొనే ఆహారాల్లో ఫైబర్ ఎక్కువ ఉన్న (పండ్లు మరియు కూరలను) చేర్చుకోవాలి. ఇవి మలబద్దక సమస్యను నివారించంచడంలో గ్రేట్ గా సహాయపడు తాయి . ఇవి బౌల్ మీద ఒత్తిడి పెంచి తిన్న ఆహారం స్మూత్ గా జీర్ణం అయ్యేందుకు మరియు విసర్జనకు సహాయపడుతాయి . ఎక్కువగా ద్రవాలున్న ఆహారాలు మరియు పానీయాలు తీసుకోవడం వల్ల బౌల్ మూమెంట్ కు సహాయపడుతాయి. బౌల్ మూమెంట్ ప్రాసెస్ లో మన శరీరంలోని వివిధ రకాల టాక్సిన్స్ మరియు వేస్ట్ ప్రాడక్ట్స తొలగింపబడుతుంది. అందు వల్ల అలా వేస్ట్ ప్రాడక్ట్స మన శరీరం నుండి ప్రతి రోజూ బయటకు విసర్జించకుండా నిలుపుదల జరిగినప్పుడు ఆరోగ్యపరంగా వివిధ రకాల సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. మలబద్దకంను నివారించే నేచురల్ అండ్ హెల్తీ ఫుడ్స్ మలబద్ద సమస్య నివారించుకోవడానికి కొంత మంది తక్షణ ఉపశమనం పొందడానికి కొన్ని మందులను వాడుతుంటారు, అవి విరేచనాలకు దారితీస్తాయి. మలబ్దక సమస్యను ప్రస్తుతానికి నివారించినా, వాటికి మీరు వ్యసన పరులుగా మారుతారు . కాబట్టి, అలా మందులతో అనారోగ్య సమస్యలకు గురి కాకుండా చాలా సున్నితంగా మలబద్దక సమస్యను నివారించుకోవడం కోసం మలబద్దకాని కారణం అయ్యే కొన్ని ఆహారాలను లిస్ట్ ను క్రింది విధంగా సూచించండం జరిగింది. వీటికి దూరంగా ఉన్నట్లైతే మలబద్దక సమస్యను నివారించుకోవచ్చు.

**బ్రెడ్:** వీట్ అండ్ బార్లీ బ్రెడ్ తో తయారుచేసిన బ్రెడ్. వీటిలో ఫ్రక్టాన్స్ మరియు గ్లూటెన్లు అధికంగా ఉంటాయి. చాలా మందిలో ఈ గ్లూటెన్స్ మరియు ఫ్రక్టాన్స్ జీర్ణం అవ్వకుండా శరీరంలోకి షోషింపకుండా ఉంటాయి. తర్వాత ఇది జీర్ణం కాకకపోతే పొట్టలో బ్యాక్టీరియా ఏర్పడే ప్రమాధం ఉంది. దాంతో పొట్టలలో గ్యాస్, పొట్ట ఉదరంలో నొప్పి, అసౌకర్యం మరియు ఇతర బౌల్ మూమెంట్ లక్షణాలు కలిగి ఉంటాయి.

**రెడ్ మీట్:** రెడ్ మీట్ ఒక్కటీ మలబద్దకానికి కారణం కావకపోవచ్చు భోజనంతో పాటు రెడ్ మీట్ తీసుకొన్నప్పుడు మీరు వెజిటేబుల్స్ ను తినకుండా ఉండటం వల్ల జీర్ణక్రియకు కష్ట అవుతుంది . కాబట్టి రెడ్ మీట్ తీసుకొన్న మంచి ఆహారం తీసుకోవడం మంచిది. మాంసాహారం తీసుకొన్న సలాడ్స్ మరియు బేక్ చేసిన బంగాళదుంపలు తీసుకోవడం మర్చి పోకండి.

కుక్కీస్ వీటిని రీఫైడ్ ఫ్లోర్ తో తయారుచేస్తారు ఇవి మలబద్ధకానికి కారణం అవుతాయి. ఈ ఆహారాలు గౌట్ ఆరోగ్యానికి అంత మంచివి కావు. కాబట్టి ఇలాంటి ఆహారాలను అకేషనల్‌గా తీసుకోవాలి. రెగ్యులర్ గా తీసుకోకూడదు.

**పండని పచ్చి అరటిపండ్లు:** పండని పచ్చి అరటిపండ్లు తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది. బాగా పండిన అరటిపండ్లలో న్యూట్రీషి యన్స్ మరియు ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మలబద్దక నివారణకు బాగా పండిన అరటిపండ్లను తీసుకోవాలి.

**చిప్స్ :** బంగాళదుంప చిప్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు మీ పొట్టను చాలా త్వరగా ఫిల్ చేస్తుంది. అందువల్ల మీరు రెగ్యులర్ గా తీసుకొనే నార్మల్ మీల్స్ (పండ్లు మరియు కూరగాయల) ను తినకుండా మానేస్తుంటారు. పొటాటలో చిప్స్ ఎక్కువగా తినడం వల్ల మలబద్ధకానికి గురి చేస్తుంది.

**చాక్లెట్:** డార్క్ చాక్లెట్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని అంటారు. కానీ మోతాదుకు మించి తీసుకోవడం వల్ల మలబద్ధకానికి గురిచేస్తుంది. ప్రేగుయొక్క సంకోచవ్యాకోచాలకు అంతరాయం కలిగిస్తుంది. ఎక్కువ చాక్లెట్స్ తినడం వల్ల మలబద్ధకానికి దారితీస్తుంది.

**డైరీ ప్రొడక్ట్స్:** డైరీ ప్రొడక్ట్స్ లో చీజ్ మరియు ఇతర లోఫ్యాట్ డైరీ ప్రొడక్ట్స్ లో ఫైబర్ తక్కువగా ఉంటుంది మరియు ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. ఈ ఆహారాలు జీర్ణక్రియను తగ్గించి మలబద్ధకానికి గురి చేస్తాయి. కాబట్టి మీ రెగ్యులర్ డైట్ లో వెజిటబుల్ లేదా ఫ్రూట్ సలాడ్స్‌ను తీసుకోవాలి.

## అల్పపీడనం ఏర్పడడంతో లోతట్టు ప్రాంతాలు అప్రమత్తంగా ఉండండి

- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం : అల్పపీడనం ఏర్పడడంతో రానున్న 2, 3 రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున నగరంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జివిఎంసి కమిషనర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె 3, 4వ జోన్ల పరిధిలోని పాండురంగా పురం, ఆర్. కె. బీచ్, ఫిషింగ్ హార్బర్, పాత పోస్టాఫీసు, ఇందిర ప్రియదర్శిని స్టేడియం రోడ్డు, కాన్వెంట్ జంక్షన్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అల్పపీడనంతో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎక్కడా గెడ్డలు, కాలువలు పొంగకుండా వాటిలోని వ్యర్థాలను తొలగించాలని, కాలువలు శుభ్రంచేసిన వెంటనే కాలువలపై కప్పులు మూయాలని ఆదేశించారు. పాండురంగాపురం పరిధిలో కేబుల్ వైర్లు చాల చోట్ల అస్తవ్యస్తంగా కింద పది ఉన్నాయని, వీటిని వెంటనే తొలగించాలని, డిప్లొయ్మెంట్ ప్లాన్ ప్రకారం పారిశుధ్య కార్మికులకు సర్దుబాటు చేసి, ఎవరికి నిర్దేశించిన పనిని వారిచే చేయించాలని శానిటరీ సూపర్వైజర్ను ఆదేశించారు. చాల చోట్ల, చెట్ల కొమ్మలు పడియున్నాయని, బహిరంగ ప్రదేశాలలో చెత్త కుప్పలు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, రాత్రిలు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసిన వాహనాలు కింద చెత్త అధికంగా ఉంటుందని, వాటిని శుభ్రం చేయాలని శానిటరీ అధికారులను ఆదేశించారు.


ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డా. కె.ఎస్.ఎల్.జి. శాస్త్రి, మూడవ జోనల్ కమిషనర్ శివప్రసాద్, కార్య నిర్వాహక ఇంజినీరు చిరంజీవి, ఎఎంఒహెచ్ రమణ మూర్తి, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారు



విశాఖపట్నం: గుంటూరులో విద్యార్థిని రమ్య హత్యను పనిలేని టీడీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి అవంతి శ్రీనివాసరావు మండిపడ్డారు. లోకేష్ బరువుతో పాటు విచక్షణ కోల్పోయారని ఎద్దేవా చేశారు. గ్రామస్థాయి నాయకులు కంటే లోకేష్ భాష అధ్వానంగా ఉందని దుయ్యబట్టారు. సీఎం వైఎస్ జగన్‌పై వ్యక్తిగత దూషణలకు లోకేష్ దిగడం సరికాదన్నారు. పోలీసు స్టేషన్ నుంచి విడుదలైన లోకేష్ ఏదో విజయం సాధించినట్టు ప్రవర్తించడం అతని అవివేకమని విమర్శించారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టీడీపీ నేతలకు లేదని ధ్వజమెత్తారు. విద్యార్థిని రమ్య హత్య బాధాకరమని, అపదలో ఉన్న యువతులు దిశ యాప్ వినియోగించుకోవాలని మంత్రి అవంతి సూచించారు. తమ ప్రభుత్వ హయాంలో యువతులు, మహిళల హక్కులు భంగం కలిగిస్తే సీఎం వైఎస్ జగన్ ఉపేక్షించరని గుర్తుచేశారు. పోలీసులు సకాలంలో నిందితుడ్ని అరెస్ట్ చేశారని తెలిపారు. సీఎం జగన్ రమ్య తల్లిదండ్రులకు బాసటగా నిలిచే క్రమంలో ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.

## సీఎం జగన్‌కి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవోలు



తాడేపల్లి: దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తమ ప్రమోషన్ సమస్యను తీర్చినందకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఎంపీడీవోలు. ఈ క్రమంలో మంగళవారం ఎంపీడీవోలు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్‌ని కలిశారు. తమ ప్రమోషన్స్ వల్ల కింది స్థాయిలోని 13 కాడెర్స్ వారికి ప్రమోషన్స్ వస్తున్నాయని ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఎంపీడీవోలకు ప్రమోషన్లు లేక ఇబ్బంది పడ్డారని తెలిపారు. సీఎంగా వైఎస్ జగన్ వచ్చాక తమకు న్యాయం జరిగిందన్నారు. మరో పదిరోజుల్లో తమ ప్రమోషన్స్ ఉత్తర్వులు రానున్నాయి. ఈ క్రమంలో ఈ ఏడాది నవంబర్లో లక్ష మంది పంచాయతీరాజ్ ఉద్యోగులతో కృతజ్ఞత సభ పెడతాం అన్నారు. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితి మెరుగైన తర్వాత ఉద్యోగులకు పీఆర్సీ వంటివి అన్ని అమలు చేస్తారన్నారు.

నమ్మకం పోతున్న సమయంలో సీఎం జగన్ న్యాయం చేశారు "మాలో కొంత మంది రిటైర్ కూడా అయ్యారు. నమ్మకం పోతున్న సమయంలో సీఎం జగన్ మాకు న్యాయం చేశారని" ఎంపీడీవో అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.బ్రహ్మయ్య తెలిపారు. గతంలో వైఎస్సార్ దీనికోసం కృషి చేశారు... ఆయన కుమారుడు ఇప్పుడు అమలు చేశారన్నారు. సీఎం జగన్ నిర్ణయం వల్ల ఒకే సారి 300 మందికి ప్రమోషన్స్ వస్తున్నాయన్నారు. ఈ క్రమంలో తాము కూడా ఇంకా ఎక్కువ బాధ్యత తీసుకుని పనిచేస్తామన్నారు. సీఎం జగన్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## గీతంతో ఎలాన్ 'వర్సిటీ' అవగాహన ఒప్పందం

సాగర్‌నగర్ : ఫిజియోథెరిపీ, బిజినెస్ అనలిటిక్స్, ఇంజనీరింగ్ తదితర విభాగాలలో సంయుక్తంగా బోధన, పరిశోధనలు నిర్వహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అమెరికాలోని ఎలాన్ విశ్వవిద్యాలయంతో మంగళవారం తేదీ: 17-08-2021న అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ ఎలాన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ అశ్వనిఓలేటి అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఉన్నత విద్యను అందించడానికి గీతం ప్రణాళికాయుతంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా గీతంను నిలపడానికి ఈ తరహా ఒప్పందాలు సహాయ పడతాయన్నారు.

ఎలాన్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ అశ్వనిఓలేటి మాట్లాడుతూ చుట్టూ ఉన్న సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేపట్టాలనేది తమ లక్ష్యం అన్నారు.

గీతం మేనేజ్‌మెంట్ కళాశాల డీన్ ప్రొఫెసర్ వై.గౌతమరావు, ఇంజనీరింగ్ కళాశాల డీన్ ప్రొఫెసర్ సి.విజయ శేఖర్, ఫిజియోథెరిపీ విభాగం డైరక్టర్ డాక్టర్ మాధురీ కాశీ, ఎలాన్ విశ్వవిద్యాలయం హెల్త్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ రెబెక్ నెదుస్కీ, బిజినెస్ స్కూల్ డీన్ రఘుతాడేపల్లి తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## గీతం కౌటిల్య స్కూల్‌లో ప్రముఖుల సందడి


### హైదరాబద్ ప్రాంగణంలో పబ్లిక్ పాలసీ పై చర్చలు




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో నూతనంగా ప్రారంభించిన కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ విద్యాలయంలో దేశంలోని పలువురు ప్రముఖులు హజరై మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి చర్చలలో పాల్గొన్నారు. జమ్ము కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, తెలంగాణ రాష్ట్ర ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కె.టి.ఆర్, ప్రధాన మంత్రి మాజీ సలహాదారు డాక్టర్ సంజయ్ బారు, మహరాష్ట్ర పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక చతుర్వేది తదితరులు పాల్గొని దేశంలో పబ్లిక్ పాలసీ నిపుణుల అవసరాన్ని వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానులు ఇచ్చారు. బుధవారం కొనసాగే కార్యక్రమాలలో మాజీ ఆర్థిక మంత్రి పి.చిదంబరం, ప్రముఖ క్రీడా శిక్షకుడు పుల్లెల గోపిచందు తదితరులు పాల్గొనున్నారు. ఈ కార్యక్రమాలను గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

## ఏపీలో తగ్గుముఖం పట్టిన కరోనా పాజిటివిటీ రేటు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా వ్యాప్తి తగ్గుముఖం పడుతోంది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,063 పాజిటివ్ కేసులు నమోదవ్వగా, 11 మరణాలు సంభవించాయి. ఇక నిన్న 1,929 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటివరకు 19,65,657 మంది కోలుకున్నారు గత 24 గంటల్లో 59,198 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా.. ఇప్పటివరకు 2,57,67,609 మందికి కరోనా పరీక్షలు చేశారు. మొత్తం 13,671 మంది మృత్యువాతపడ్డారు. ప్రస్తుతం 16,341 యాక్టివ్ కేసులున్నాయి.




## రైతుల పంటలకు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ ను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలి

విశాఖపట్నం : 17 వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లిఖార్జున మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖకు సంబందించి ఆర్ బి కె ల ద్వారా ఎరువులు, పురుగుమందులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, పంటల యొక్క స్థితిగతులపై మండల వ్యవసాయ అధికారులు రోజు వారి జాగ్రత్తలపై రైతులకు తెలియజేయాలని ఆదేశించారు. రైతుల పంటలకు సంబందించి ఈ క్రాప్ బుకింగ్ ను ఖచ్చితంగా నమోదు చేయాలని అదే విధంగా ఈ కె వై సి కూడా త్వరితగతిన ముగించాలన్నారు. వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన యూనిట్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయం పై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. పశుసంవర్ధకం, ఉద్యానవనం, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖలలో జరుగుతున్న పనుల ప్రగతి పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం .వేణుగోపాల రెడ్డి, వ్యవసాయ శాఖ జె డి లీలావతి, పశుసంవర్ధకం, ఉద్యానవనం, మైక్రో ఇరిగేషన్, మత్స్యశాఖల జాయింట్ డైరక్టర్లు, ఇతర అధికారులు హాజరైయారు.




## రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం ఉన్నది

మంత్రి అవంతి శ్రీనివాసరావు



భీమునిపట్నం : రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డెభై మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ లాబ్ ని మంగళవారం మంత్రి ప్రారంభించారు. దీనితో పాటు సుమారు యాభై మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించ తలబెట్టిన మార్కెట్ కమిటీ నూతన భవనానికి మంత్రి శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయాన్ని పండగలా మార్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని, రైతులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రినే మించిపోయారని అన్నారు. అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ నిచ్చి ఆదుకున్నారని, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పగలు తొమ్మిది గంటల నాణ్యమైన విద్యుత్ ని రైతులకు అందజేస్తున్నారని ఆయన చెప్పారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతుల బాగు కోసం రెండడుగులు వేస్తే, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పది అడుగులు ముందుకు వేశారని ఆయన అన్నారు. రైతులకు పెట్టుబడి కోసం ప్రతి రైతుకు పదమూడు వేల ఐదు వందల రూపాయలు ఇస్తున్నారని, దానివలన రైతు పెట్టుబడి కోసం వడ్డీ అప్పులు చేయకుండా నిశ్చింతగా వ్యవసాయం చేసుకోవచ్చని మంత్రి అన్నారు. అంతే కాకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, కల్తీ లేని ఎరువులు అందజేస్తున్న ప్రభుత్వం తమదేనని అన్నారు. ఈ క్రాప్ విధానంతో పంటలకు భీమా కల్పిస్తున్నామని, ప్రకృతి విపత్తుల వలన గానీ మరేదైనా కారణం వలన గానీ పంట నష్టం జరిగితే భీమా ద్వారా రైతుకి ఎటువంటి నష్టం లేకుండా డబ్బులు అందుతాయని ఆయన వివరించారు. గత ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని, అది పబ్లిసిటీ ప్రభుత్వమని ఆయన విమర్శించారు. జీవీఎంసీ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ పూర్వం జిల్లాకి ఒకటో, రెండో అగ్రి టెస్టింగ్ లాబ్ లు ఉండేవని, కానీ ఈ ప్రభుత్వం వచ్చాక రైతులకు అండగా ఉండడం కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక లాబ్ ని ఏర్పాటు చేయడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు. చదవల సుబ్రమణ్యం, , సంద్యా రత్న ప్రభ, ఎంపి డి ఓ వెంకట రమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ పెదబాబు, గాడు. వెంకటప్పడు , నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com